# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 19, నవంబర్ 2022 | 16 పేజీలు






2లో...

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర ఆరోగ్య బృందం





## పథకాలు ఘనం..

## ప్రచారం శూన్యం

పేదలకు బీమాతో ప్రయోజనాలు

అగాహన కల్పిస్తేనే ఫలితాలు

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పలు బీమా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టింది. అవి ప్రయోజనకంగా ఉన్నప్పటికీ ప్రచార లోపంతో పేదలకు దూరంగా ఉన్నాయి. కనీస బీమా సౌకర్యంతో పాటు వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా పింఛన్ వచ్చేలా కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రయోజనాలను కల్పిస్తోంది. ఇందులో ముఖ్యంగా ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్షా బీమా యోజన. అటల్ పింఛన్, జన్ ధన్ యోజన తదితర పథకాలు ఉన్నాయి. వీటిపై అవగాహన లేకపోవడంతో ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. జిల్లాలోని ఆయా బ్యాంకుల్లో లక్షల మంది ఖాతాదారులు ఉన్నారు. ప్రతి బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రారంభించగా ఖాతాదారులకు అవగాహన లేకపోవడం, ప్రచార లోపంతో వాటి ఫలాలను పొందలేకపోతున్నారు.




2 లో..



## మోడీని గద్దె దించటానికి..

# మరో పోరాటం

**● రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ●**

**తిరుమలగిరి నవంబర్ 18 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేయడానికి చూస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని గద్దె దించడానికి ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన మాదిరిగా మరో పోరాటం చేద్దామని ఇందుకు తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సిద్ధం కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రైతులకు గోదావరి జలాల ద్వారా నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ప్రతి పంట పెట్టుబడికి ఎకరాకు సంవత్సరానికి రూ.10 వేలు రైతు ఏ కారణం చేతనైనా మృతి చెందిన రూ.5లక్షల బీమా సౌకర్యం,

2లో...





## మిర్యాలగూడ అర్డీఓగా చెన్నయ్య

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త**

మిర్యాలగూడ అర్డీఓగా బి.చెన్నయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అర్డీఓగా పనిచేసిన రోహిత్‌సింగ్ డిప్యూటి స్పెషల్ కలెక్టర్‌గా పధోన్నతిపై నల్లగొండ సిసిఎల్ బదిలీపై వెళ్లారు. కాగా గ్రూప్-2 ద్వారా రెవిన్యూశాఖలో ఉద్యోగ బాధ్యతలు మొదలు పెట్టిన చెన్నయ్య వరంగల్, ఖమ్మం జిల్లాల్లో తహశీల్దార్‌గా పనిచేసి 2017లో హుజురాబాద్ అర్డీఓగా అనంతరం సిద్దిపేట డిఅర్వోగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యోగ బదిలీలో భాగంగా మిర్యాలగూడ అర్డీఓగా బాధ్యతలు స్వీకరించారు.

**ఎమ్మెల్యేను కలిసిన అర్డీఓ**

మిర్యాలగూడ అర్డీఓగా బాధ్యతలు తీసుకున్న చెన్నయ్య ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు

**చింతలపాలెం, ప్రభాతవార్త :** కృష్ణానదిలో అనుమతి లేని బల్లకట్టు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుంది. మండలంలోని చింత్రియాల కృష్ణానది రేవు నుండి పరిమితికి మించి వాహనాలు, ప్రయాణీకులను ఎక్కించడం, రక్షణ చర్యలు లేకపోవడంతో పాటు అస్తవ్యస్త నిర్వహణతో బల్లకట్టు నిర్వహణ జరుపుతున్నారు. ఈ కృష్ణానది సరిహద్దు ప్రాంతం కావడంతో యథేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగుతుంది. గతంలో జిల్లా పరిషత్‌లో నిర్వహించే వేలంపాటకు నిర్వాహకులు పోటా పోటీగా పాల్గొనే వారు. వేలంపాట నిర్వహించిన తర్వాత మండలంలోని బుగ్గమాదారం, చింత్రియాల బల్లకట్టుల వేలం పాట ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. గత రెండు సంవత్సరాలుగా ఎవరు వేలంలో పాల్గొననందున వేలంపై ఆసక్తి చూపకపోవడం తో జిల్లా పరిషత్‌కు బాగానే ఆదాయానికి గండి పడింది.



- కృష్ణానది వారధిగా హద్దులు దాటిన అక్రమాలు
- జోరుగా సున్నం, బియ్యం, గుట్కా, సారా దందా
- పట్టించుకోని అధికార యంత్రాంగం

## బల్లకట్టు

# బరి తెగింపు

2 లో..

## పథకాలు ఘనం.. ప్రచారం శూన్యం

**ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం....**

ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తికి జీరో అకౌంట్ అందించడం లక్ష్యం. ఎటువంటి డబ్బు జమ చేయకుండా బ్యాంకుల ద్వారా ఈ ఖాతాలను తీయవచ్చు. ఖాతాదారుడికి డెబిట్ కార్డుతో పాటు లావాదేవీలకు అనుగుణంగా రూ. 5 వేల ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం ఉంటుంది. కనీసం 90 రోజులకు ఒకసారి కార్డు ద్వారా లావాదేవీలను నిర్వహించుకోవాలి. ప్రమాదంలో మృతి చెందితే లక్ష రూపాయలు, శాశ్వత వికలాంగులు, అయితే రూ. 30 వేల భీమా వర్తిస్తుంది. ఆరు నెలల ఖాతాల నిర్వహణ సక్రమంగా ఉంటే ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం కల్పిస్తారు.

**ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాలు....**

ఏడాదికి కేవలం రూ. 20 ప్రీమియంతో జీవనజ్యోతి, సురక్షా భీమా యోజన పథకంలో అందుబాటులో ఉంది. 18 ఏళ్ల నుండి 70 ఏళ్ల వృద్దులు సైతం ఈ పథకం ద్వారా భీమా నమోదు చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా లభిస్తుంది.

**అటల్ పెన్షన్ యోజన పథకం....**

అటల్ పెన్షన్ యోజన పథకం ద్వారా కార్మికులకు, ప్రైవేట్, ఇతర ఉద్యోగాలు చేసే వారికి వృద్దాప్యంలో ఫించన్ వచ్చే పథకం ఇది. 18 ఏళ్ల నుండి 40 వేళ్ల వరకు ప్రతి ఏడాది వారి వయస్సును బట్టి రూ. 42 నుండి రూ. 210 వరకు ప్రీమియం చెల్లించాలి. ఇలా 20 ఏళ్లు చెల్లిస్తే నెలకు రూ. 5 వేలు పెన్షన్ పొందవచ్చు. ఈ ఫించన్ పథకంలో లబ్దిదారుడు మృతి చెందితే ప్రీమియం వడ్డీతో సహా కుటుంబ సభ్యులకు చెల్లిస్తారు.

**ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం....**

ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకంలో భాగంగా ఖాతాదారులు రూ. 436 ప్రతి ఏటా ప్రీమియంగా చెల్లిస్తే రూ. 2 లక్షల వరకు సహజ మరణానికి భీమా వర్తిస్తుంది. పాలసీదారుడు ప్రమాదవశాత్తు మృతి చెందినా, గాయపడినా భీమా వర్తిస్తుంది. ఖాతాదారుడు చేరిన నాటి నుండి ఏటా వారి ఖాతా నుండి ప్రీమియాన్ని మినహాయించుకుంటారు. 18 ఏళ్ల నుండి 50 ఏళ్ల వయస్సున్న ఖాతాదారులు ఇందులో చేరవచ్చు.

**ఎప్పుడైనా ధరఖాస్తు చేసుకోవచ్చు: చేబర్తి లక్ష్మణ్‌రావు, ఎపిజివిబి బ్యాంకు మేనేజర్, గుండ్రాంపల్లి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ది పొందాలనుకునే అర్హులైన ఖాతాదారులు ఎప్పుడైనా పథకాలకు ధరఖాస్తులు చేసుకోవచ్చు. సదరు పథకాలన్నీ అన్ని బ్యాంకులకు వర్తిస్తాయి. ధరఖాస్తు చేసుకున్న వెంటనే ఆ పథకం అమలులోకి వస్తుంది. ఈ పథకాలపై బ్యాంకుల ద్వారా తమ పరిధిలో కళాజాత బృందంతో ఆటపాటలతో, పలు సమావేశాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వీటికి చివరి తేదీ అంటూ ఏదీ లేదు. ఖాతాదారులందరికీ ఎప్పటికప్పుడు ఈ పథకాలపై అవగాహన కల్పిస్తున్నాము.

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై నిర్లక్ష్యం తగదు: బొడిగె లక్ష్మయ్యగౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి**

ప్రైవేట్ బ్యాంకుల ఉద్యోగుల్లాగా వ్యవహరించకుండా నిరుపేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇలాంటి పథకాలను బ్యాంకుల అధికారులు ఖాతాదారులకు వివరించాలి. కేంద్రం ప్రవేశపెట్టిన భీమా పథకాలు మాలాంటి వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటి గురించి చదువుకున్న మాకే అంతంగా తెలియదంటే ప్రచార లోపం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా స్పందించి ఖాతాదారులకు తప్పనిసరిగా కేంద్ర పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలి.

**బ్యాంకుల అధికారులు చొరవ చూపించాలి: పల్లపు బుద్దుడు, ఉరుమడ్ల**

కేంద్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశపెడుతోంది. కాకపోతే ప్రచార లోపంతో క్షేత్ర స్థాయిలో వాటి ఫలాలు నిరుపేదలకు దక్కడం లేదు. నిరుపేదలకు అండగా నిలిచే భీమా పథకాలు చాలా మందికి తెలియదంటే అతిశయోక్తి కాదు. నిరుపేదల పక్షాన బ్యాంకు శాఖల అధికారులు సిబ్బంది వారికి తెలిపేలా భాద్యతగా వ్యవహరించాలి.

# ముఖ్యమంత్రి కేసీఆర్.. తెలంగాణ రైతుల ధైర్యం

- దేశానికి అన్నం పెట్టే స్థాయికి చేరిన తెలంగాణ
- కేంద్ర విధానాలు తిప్పికొడుతూ దేశానికి వేగుచుక్కైన ముఖ్యమంత్రి కేసీఆర్
- పేట వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల ధైర్యం, ఆత్మ విశ్వాసానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నా.రు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రములోని వ్యవసాయ మార్కెట్లో పత్తి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక రైతు ముఖ్యమంత్రిగా ఉండడంతో అన్ని విధాల రైతుల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్ర బడ్జెట్లో 60% వ్యవసాయం కు కేటాయించి రైతులకు ఉరట కల్పించారన్నారు. వ్యవసాయ రంగానికి ప్రధానంగా కావలసిన సాగునీరు, పంట పెట్టుబడి, మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు విశేష కృషి చేశారని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం రాకముందు 20 లక్షల బోర్లతో వ్యవసాయం చేసే రైతులు నేడు 24 గంటల ఉచిత విద్యుత్తో తమకున్న భూమిని అంతా వ్యవసాయం చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా విద్యుత్ రంగంలో తనదైన విధానంతో దేశంలో ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను చరిత్రకి ఎక్కించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దీ అన్నారు. కృష్ణ గోదావరి జలాల్లో మన వాటా తెచ్చి తెలంగాణ రాకముందు కోటి ఎకరాల సాగు చేసే రైతులు, ప్రజలకు కావలసిన బియ్యం కూడా బయట నుంచి తెచ్చుకునే వాళ్లమని నేడు మూడు కోట్ల టన్నుల ధాన్యం అందించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు ఒక పూట తిండి పెట్టలేని విధానాలు కేంద్రం అవలంబిస్తుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణను తీర్చిదిద్దారన్నారు. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, పంట పెట్టుబడి, రైతుబంధు అందిస్తూ రైతు సంక్షేమానికి పాటుపడుతున్నాడు అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే మార్కెట్లను బిజెపి ప్రభుత్వం తీసివేయాలని చూస్తే తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ మార్కెట్లను నడిపించుతామని కచ్చితంగా చెప్పి మార్కెట్లను నడుపుతున్నారన్నారు. ఇవాళ ప్రైవేట్ వ్యక్తులు సైతం కొనుగోలలో పాల్గొంటూ ప్రభుత్వ మార్కెట్లను బలోపేతం చేస్తున్నారని అన్నారు. గుజరాత్ సహ ఏ రాష్ట్రంలో పంట పెట్టుబడి, ఉచిత విద్యుత్, నీటి సౌకర్యం ఇచ్చే రాష్ట్రాలు లేవని తెలంగాణలో ఇవన్నీ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను దెబ్బకొట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. వారి ప్రయత్నాలను తిప్పికొడుతూ అన్ని దాడులను ఎదుర్కొంటూ దేశ ప్రజలకు దిక్సూచిగా ఓ వేగుచుక్కగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచాడన్నారు. ప్రజలు సరైన సమయంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని దేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం చాలా అవసరం అని అన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర ఆరోగ్య బృందం

**నాగారం, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కేంద్ర ఆరోగ్య బృందం సందర్శించారు. సందర్భంగా వారు ఫైలేరియా మాత్రల పంపిణీ విధానంపై ఆరోగ్య సిబ్బందిని ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.ఫైలేరియా మాత్రలను ప్రతి ఇంటికి పంపిణీ చేసి ఫైలేరియా నివారణకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తుల్లో నాగారం మండలంలో అత్యధికంగా ఉండడంతో కేంద్ర బృందం సందర్శించినట్టు వారి తెలిపారు. ఫైలేరియా నివారణ మాత్రల పంపిణీలో జరుగుతున్న లోపాలను సరిదిద్ది 100% ఫైలేరియా వ్యాధి నిర్మూలన కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సబ్యులు డాక్టర్ నీరజా బింగ్రా, డాక్టర్ అతుల్ వితన్, డాక్టర్ దత్త, డాక్టర్ సత్యేంద్ర పాండే డాక్టర్ విజయ్ డాక్టర్ స్నేహలత ఫైలేరియా అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, జోనల్ ఫైలేరియా అధికారినీ స్వర్ణలత, జిల్లా టీకాల అధికారి వెంకటరమణ ఫైలేరియా సబ్యులకు నరసయ్య డాక్టర్ నజియా డాక్టర్ హర్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బల్లకట్టు బరి తెగింపు

గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా చింత్రియాల బల్లకట్టును యధేచ్ఛగా తిప్పుతున్నారు. బల్లకట్టు నిర్వాహకులుకనీస నిబంధనలు పాటించడం లేదు. జిల్లా పరిషత్‌వారు వేలంపాట గతంలో ఎన్నిసార్లు నిర్వహించినా ఎవరు పాల్గొనడానికి ఆసక్తి చూపలేదు. ఏపి, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కూడలి ప్రాంతంగా చింతలపాలెం మండలం ఉంది. హైద్రాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై నిఘా ఎక్కువగా ఉండటంతో అక్రమార్కులు ఈ మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్తున్నట్లు సమాచారం. సరిహద్దు ప్రాంతంలో నిఘానేత్రం లేనందున అక్రమార్కుల ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. ఈ బల్లకట్టుపై లారీలను రూ.900లు, ఆటోలకు రూ.400లు, బైక్‌లు ఒక వ్యక్తికి రూ.50లు తీసుకొని తెలంగాణ నుండి ఆంద్ర, ఆంద్ర నుండి తెలంగాణకు రవాణా కొనసాగిస్తున్నారు. ఈ బల్లకట్టు నిర్వహణ ద్వారా ఎలాంటి చెక్‌పోస్టులు తెలంగాణ వైపుగానీ, ఆంధ్ర వైపుగానీ లేకపోవడంతో ఇల్లీగల్ బిజినెస్ అడ్డాగా బల్లకట్టు మారింది. ప్రభుత్వం వారు ఎన్నిసార్లు వేలం నిర్వహించినప్పటికీ ఎవరు పాల్గొనకుండా ఈ విధంగా అనుమతులు లేకుండా బల్లకట్టు నిర్వహణ కొనసాగిస్తున్నారు. ఇలా కొనసాగిస్తున్న రవాణాపై నదిలో ఏదైనా అపాయం జరిగినట్లయితే దానికి ఎవరు కారకులో, అట్టి విషాదాన్ని ఎవరు నింపుతారో ..గతంలో నదుల్లోఇలాంటి బోటు ప్రమాదాలు అనేకం ఉన్నాయి. నిర్వాహకులపై కఠిన చర్యలు .. అనధికారంగా నదిలో బల్లకట్టు తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బల్లకట్టు తిరుగుతున్న సమయంలోనే పట్టుకుంటాం. జడ్‌పి సీఈవో సురేష్‌బాబు బల్లకట్టు నిలిపి వేయమని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడివో గ్యామానాయక్ తెలిపారు.

# మోడీని గద్దె దించటానికి మరో పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

రైతులు పండించిన ధాన్యాన్ని గింజ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు, అంతేగాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, దళితబంధు, ఇంటింటికి నల్లా నీళ్లు అందించడం వంటి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతున్నాయన్నారు. ఎనిమిదేళ్లలో ఇన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కెసిఆర్ చేసి చూపించడంతో ఈపథకాలు మోడీ ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పాలించిన ప్రధానమంత్రి స్వరాష్ట్రమైన గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు తెలంగాణ సంక్షేమ పథకాలు చేయడంతో మోడీపైన వ్యతిరేకత వస్తుందని చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేయలేని ప్రధాన మంత్రి మోడీ కెసిఆర్ అమలు చేస్తున్న తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్ర చేస్తున్నారని అందుకే మోడీని గద్దె దించడానికి మరో ఉద్యమానికి అందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మోడీ విదేశాలలో ఉన్న నల్లధనాన్ని తీసుకు వచ్చి పేదల ఖాతాలలో జమ చేస్తామని చెప్పి, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామనిచెప్పి ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ప్రమాదకారిగా ఉన్న బిజెపిని ఎదుర్కోవడానికి అందరు కెసిఆర్ మద్దతుగా నిలవాలని కోరారు.

**సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిద్ధాం ..**

బడుగుల లింగయ్యయాదవ్, ఎంపి.. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేద్దామన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబీమా, దళిత బంధు ఏ రాష్ట్రంలో అమలు చేయలేదని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 ఎమ్మెల్యే స్థానాలు టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడంలో రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి పాత్ర ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

**గుజరాత్ గులాంలను తరిమి కొడదాం..**

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ .. గుజరాత్ గులాంలను దేశంలో పాలించడానికి అవకాశం కల్పించకుండా తరిమి కొడదామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను బిజెపి తీసుకొచ్చిందని వాటిని వెనక్కు తీసుకునే విధంగా రైతులు సంవత్సరంన్నర కాలంపాటు పోరాడారని ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు అండదండలు అందించారని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి నీళ్లు తీసుకువచ్చి ప్రతి పంట పొలానికి సాగు నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మొదటగా మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, వైస్ చైర్మన్ యానాల రాంరెడ్డి పాలక మండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ సోమ భరత్‌కుమార్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ రజని రాజశేఖర్, ఎంపిపి నెమరుగొముల స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, మూల అశోక్‌రెడ్డి, మరిపెద్ది శ్రీనివాస్, తిరుమలి యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, టిఆర్ఎస్ నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఆర్డీఓగా చెన్నయ్య

కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు, తహాశీల్థార్ అనిల్‌లున్నారు.

**మర్యాద పూర్వకంగా ఆర్డీఓను కలిసిన ఉద్యోగులు**

నూతనంగా ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన చెన్నయ్యకు మర్యాద పూర్వకంగా మిర్యాలగూడ తహాశీల్థార్ అనిల్, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు పుచ్చగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. కార్యాలయ ఉద్యోగులు, రెవిన్యూ డిఐ బాలాజీ, డిప్యూటి తహాశీల్థార్ హాజీ, సీనియర్ అసిస్టెంట్ జమాల్‌లున్నారు.

# రూ. 10 వేల కోట్లతో గీత కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం రూ. 10 వేల కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి సొసైటీకి తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదెకరాల స్థలాన్ని కేటాయించాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. హైద్రాబాద్‌లోని పీర్జాదిగూడలో డిసెంబర్ 9, 10 తేదీలలో జరగనున్న గీత పనివారల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభల కరపత్రాలను మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గీత కార్మికుల ఫించన్ రూ. 5 వేలకు పెంచాలని, అర్హులైన ప్రతి గీత కార్మికునికి వెంటనే ఫించన్ మంజూరు చేయాలన్నారు. గీత కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వం అందజేసే ఎక్స్ గ్రేషియాను ప్రస్తుతం ఉన్న మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు చేసి పాత పద్దతిలోనే చెల్లించాలన్నారు. చిట్యాల మండలాన్ని చండూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధి నుండి నల్లగొండ సర్కిల్ పరిధిలోకి తక్షణమే మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. హైద్రాబాద్‌లో జరగనున్న రాష్ట్ర ది ్వతీయ మహాసభలలో గీత కారి ్మకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొడిగె బక్క శెట్టి, బొడిగె ప్రభాకర్‌గౌడ్, నమ్ముల కృష్ణ, బొడిగె అంజయ్య, పాను గుల్ల వెంకటేశం, బొడిగె చిన్న మల్లయ్య, మారగోని మారయచ్య, గోపగోని లింగస్వామి, నమ్ముల చెన్నయ్య, బొగిగె సత్తయ్య, గోపగోని శేఖర్, గోపగోని వెంకటేశం, మారగోని మహాలింగం తదితరులు పాల్గొన్నారు.



# భాదిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కురుపాటి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 10 వేలను గ్రామ యువకులు భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, ఉయ్యాల నరేష్, రూపని నరేష్, దోటి భిక్షం, జనపాల జానయ్య, సింగపంగ నర్సింహ, నడింపల్లి గోపాల్, మర్రి అశోక్, కోర బోయిన వెంకటేష్, జనపాల శ్రీనివాస్, సుగురి శ్రవణ్‌కుమార్, కురుపాటి భూషయ్య తదితరులు పాల్గొన్నారు. నమ్ముల చెన్నయ్య, బొగిగె సత్తయ్య, గోపగోని శేఖర్, గోపగోని వెంకటేశం, మారగోని మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్టీరియా తెగులుతో మళ్లీ ఎండిపోతున్న వేపచెట్లు

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

మానవాళికి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే వేపచెట్లకు మళ్లీ బ్యాక్టీరియా తెగులు సోకుతుంది. ఈ తెగులుతో నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గ్రామాల్లో వేపచెట్లు ఒక్కొక్కటిగా మొత్తం ఎండిపోతున్నాయి. గత సంవత్సరం కూడా ఇదే సమయంలో వేపచెట్లకు తెగులు సోకడంతో మొత్తం ఎండిపోయాయి. ఈ తెగులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వేగంగా విస్తరించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వృక్షాలు ఎండిపోయిన విషయం విదితమే. తెగులు నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, అధికారులు రసాయన మందులు పిచికారీ చేయించారు. కొన్ని రసాయనాలు కలిపిన నీటిని చెట్లకు పోశారు. అయినప్పటికీ పచ్చగా ఉన్న చెట్లు ఫలితం లేకుండా అవి పూర్తిగా ఎండిపోయాయి. అనూహ్యంగా వాతావరణంలో వచ్చిన మార్పులతో కొన్ని నెలలకు అవి చిగురించాయి. ఎప్పటిలాగానే పచ్చని ఆకులతో చెట్లు కళకళలాడాయి. కానీ గత కొన్ని రోజులుగా మళ్లీ తెగులు విస్తరిస్తుంది. చిట్యాల మండల వ్యాప్తంగా తీవ్రంగా సోకడంతో వేపచెట్లు మొత్తం ఎండిపోయి మోడుగా కనిపిస్తున్నాయి. ఈ బ్యాక్టీరియా తెగులు నుండి వేపచెట్లను కాపాడుకోవాలంటే లీటర్ నీటిలో ప్రొఫెనోపోస్ రెండు మిల్లీ లీటర్లు లేదా కార్బెండిజిమ్ రెండు గ్రాముల మందును కలిపి పిచికారీ చేయాలని లేదా తెగులు సోకిన కొమ్మలను నరికి బావిస్టిన్ మందును పిచికిరీ చేయాలనరి మండల వ్యవసాయాధికారి పగిడి మర్రి గిరిబాబు ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు.



# రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*



ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుండె రమేష్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త ్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, టిఆర్ఎస్ నాయకులు ఆరూరి స్వామి, ముద్దసాని వెంకటరమణారెడ్డి, సింధె ఆంజనేయులు, తిరుమలయ్య, వినయ్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కోతులు, కుక్కల బెడదను నివారించాలని ధర్నా

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని వెలిమినేడు గ్రామంలో కోతులు, కుక్కలు, పందుల బెడదను నివారించాలని గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల దాడిలో ఇప్పటికే రెండు దూడలు మృతి చెందాయని, పలుమార్లు చిన్నారులు, ప్రజలను గాయపర్చినట్లు తెలిపారు. పలు వార్డులలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజి పనులను చేపట్టాలని, రాచకాలువలో మురుగు నీరు లేకుండా చూడాలన్నారు. ప్రధాన వీధుల్లో వీధిలైట్లు లేక రాత్రి వేళ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు ఆరూరి శంభయ్య, దేశబోయిన నర్సింహ, గడ్డం సత్తిరెడ్డి, ఎల్లంల బసవయ్య, సురకంటి బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, నర్సిరెడ్డి, సాయికిరణ్, ఆరూరి నర్సింహ, పవన్, ఆదిప్రకాష్, అరుణ్, గోలి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రాజు నియామకం

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా నకిరేకల్ నియోజక వర్గ కోఆర్డినేటర్‌గా మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నీలకంఠం రాజు నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పెట్టెం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత మూడున్నరేళ్లుగా రాజు సోషల్ మీడియా సభ్యుడిగా పని చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవి భాధ్యతలను శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షుడు ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జి సతీష్ మన్నె, రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పెట్టెంలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామాల్లో నాటిన ఈత, ఖర్జూర మొక్కల పోషణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుల్ల అచ్చాలుగౌడ్ అన్నారు. మండలంలోని బోయగుబ్బ గ్రామంలోని గీత కార్మికులు పెంచుతున్న ఈత, ఖర్జూర చెట్లను ఆయన ఆ సంఘం నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం ఎనిమిదెకరాల భూమిలో ఈత, ఖర్జూర చెట్లను నాటి పెంచుతున్నారని వాటి పోషణకు దాదాపు రూ. 2 లక్షలు ఖర్చు చేసినా ఎదుగుదల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వృత్తిపై ఆధారపడి 60 కుటుంబాలు జీవిస్తున్నట్లు తెలిపారు. సొసైటీ పేరున ఎనిమిదెకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఆ భూమిలో నాటిన మొక్కల పోషణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో చెట్లకు పాదులు తీయించాలని, నీటి వసతి కోసం బోరు సౌకర్యం కల్పించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రేగులగడ్డ జంగయ్య, అంతటి గణేష్, గురిజ భిక్షం, గురిజ సత్తయ్య, అంతటి భిక్షపతి, రేగులగడ్డ జగన్, గురిజ లింగమయ్య, గురిజ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని నేరడ గ్రామానికి చెందిన జంపాల గోపాల్ గత కొన్ని సంవత్సరాలుగా కండరాల క్షీణత వ్యాధితో భాదపడుతున్నాడు. శుక్రవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం తన సరుకులు, రూ. 10 వేల నగదును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మోహన్, శశికళ, కుమార్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి : మేక అశోక్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో నవంబర్ 22న నిర్వహించతలపెట్టిన రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి అన్నారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మహాసభల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల పాలకులు చిన్న చూపుతో దేశ ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. రాఫెల్ కుంభకోణాన్ని తలదన్నే వ్యవసాయ కుంభకోణం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. నూతన వ్యవసాయ చట్టాలతో వందలాది మంది రైతులు ప్రాణాలను బలిగొన్నదన్నారు. అధిక సంఖ్యలో రైతులు తరలి వచ్చి మహాసభలను జయప్రదం చేయాలని, మహాసభల్లో రైతు ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, కందాడి వంశీదర్‌రెడ్డి, బోయ యాదయ్య తదితరులున్నారు.

## మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్

వేములపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:



వేములపల్లి మండలం రావుల పెంట గ్రామానికి చెందిన రేవెల్లి రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందు తున్నాడు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని రావులపెంట ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు రేవెల్లి రాములు చికిత్స నిమిత ్తం ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయనిధి నుంచి రూ. 2లక్షల50వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా రేవెల్లి రాములుతో పాటు కుటుంబ సభ్యులు ఆపద సమయంలో అక్కున చేర్చుకుని ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తోపుచర్ల ఆంజనేయస్వామి దేవాలయంలో బోరుబావి

మాడ్గులపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:



తోపుచర్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో తిప్పర్తి మండలం సిలారిమియాగూడెం గ్రామానికి చెందిన బోరుబండి యజమాని జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బోరుబావి ఏర్పాటు చేయడం జరిగింది. బోరుబావి పనులను శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్య, ఎంపిటిసి కత్తి కనకరెడ్డితో కలిసి ప్రారంభించారు. బోరుబావి నుండి నీరు సమృద్ధిగా రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పురోహితులు బారువాది వేణుగోపాల్‌శర్మ, అయ్యప్పస్వామి మాలదారులు గమిని నిరంజన్, కసిరెడ్డి బిక్షంరెడ్డి, బొమ్మపాలెం సైదులు, మంగ సైదులు, కేసాని లక్ష్మయ్య, పాంపాటి సురేష్, కసిరెడ్డి కోటిరెడ్డి, బొమ్మపాలెం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ విద్యా సంస్థల్లో కోటి దీపోత్సవ వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని ట్రినిటీ పాఠశాలలో కోటి దీపో త్సవ వేడుకలను శుక్ర వారం కన్నుల పందు గగా నిర్వహించారు. శివ కేశ వులకు ఇష్టమైన మాసం పవిత్రమైన కార్తీక మాసంలో ఈ కోటి దీపో త్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షిస్తూ కోటి ఒత్తులను వెలి గించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్, ప్రిన్సిపల్ డా॥వి.మంజుల, చైర్మన్ కెవిబి. కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విదా ్యర్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త



ఈ నెల 20, 21 తేదీలలో భువనగిరిలో జరగనున్న తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ రా ష్ట్ర కమిటి సభ్యురాలు చెరకు యాకలక్ష్మి కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసిడిఎస్‌లో భారీగా బడ్జెట్‌ను తగ్గ ్గస్తూ రదు ్ద చేయడంలో బాగమేనన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలలకు అటాచ్‌మెంట్ చేస్తూ పరోక్షంగా అంగన్‌వాడీలను దూరం చేయడం దారుణమన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు అనేక పనులు అప్పగిస్తూ పని భారం పెంచుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాన్ని అమలు చేసి పని భారాన్ని తగ్గించాలని, మినీ అంగన్‌వాడీలు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లను గుర్తి ంచి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్‌నీలా రామ్మూర్తి, సిఐటియు జిల్లా నాయకురాలు కొండపల్లి వరలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మలు పాల్గొన్నారు.

## పట్టుదలతో శ్రమిస్తే ఉద్యోగం ఖాయం

చింతలపాలెం నవంబర్ 18 ప్రభాతవార్త



పట్టుదలతో శ్రమిస్తే ఉద్యోగం ఖాయమని కొత్తగూడెం సర్పంచ్ లక్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ఇటీవల ఎస్ఐ, కానిస్టేబుల్ ఎగ్జామ్ పాసైన వారి కొరకు 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, షాట్‌పుట్, లాంగ్ జంప్‌కు అవసరమయ్యే గ్రౌండ్‌ను ఇతను అందించాడు. ఈ గ్రౌండ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ గ్రౌండ్ ఏర్పాటు చేయుటకు మండల పోలీస్‌శాఖ కూడా సహాయ సహకారాలు అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కృషి,పట్టుదలతో ఉద్యోగం సాధించి గ్రామానికి, మండలానికి మంచి పేరుప్రఖ్యాతులు తీ సుకురావాలని తెలిపారు. ఎలాంటి సహాయ సహకారాలైనా తన వంతు సహాయం చేస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అనిత, రఫి, పరీక్షలో పాసైన యువతీ యువకులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎంపి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించాలి

చిట్యాల, నవంబర్ 18 ప్రభాతవార్త

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ నివాసంపై శుక్రవారం చేసిన దాడిని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

తిరుమలగిరి సాగర్, నవంబరు 18, ప్రభాతవార్తః



రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాజవరం గ్రామంలో కొత్తపల్లి సహకార సంఘం అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాండు, ఏవో జానకిరాములు, ఏఈవో సుష్మిత, డైరెక్టర్లు ఎల్లకాని సత్యనారాయణ, సఫావత్ బాలునాయక్, టీఆర్ఎస్ నాయకులు రమణరాజు, రాజవరం సర్పంచ్ సైదమ్మ, గ్రామ పెద్దలు, సీఈవో రావుల సత్యం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాలాజీ ఆలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని బాలాజీ రామకృష్ణ దేవాలయంలో 7వ రోజు శుక్రవారం నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. దాత పబ్బు వెంకటేశం-జ్యోతి దంపతులు కుమారుడు శ్రీహర్షగౌడ్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప భకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చెరుకు అశోక్‌గౌడ్, చెవ్వగోని మహేష్‌గౌడ్, తోర్పునూరి నర్సింహాగౌడ్, కళ్లెం నాగరాజు, బత్తుల మహేష్, చొవ్వోజు మల్లేష్‌చారి, ఐతగోని శ్రీను, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, పాశం భరత్, సిలివేరు రాజు, మార్గం శేఖర్, మీసాల శ్రీకాంత్, నాగరాజు, బొల్లో ప్రవీణ్ తదితరులున్నారు.

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలకు ముస్తాబవుతున్న నేరేడుచర్ల

నేరేడుచర్లటౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త




ఈ నెల 20, 21 తేదీలలో నేరేడుచర్లలో నిర్వహిస్తు న్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట ట 4వ జిల్లా మహాసభలకు ముస్తాబవుతుంది. జిల్లా కమిటి అధ్యక్షులు ఎస్.అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఆర్.రవీందర్, జిల్లా హైట్ కమిటి సభ్యులు ఎన్.సాంబయ్య, ఆహ్వాన సంఘం అధ్యక్షులు నర్సింహారావు, నేరేడుచర్ల,పాలకీడు, గరిడేపల్లి అధ్యక్ష, కార్యదర్శులు వై.కృష్ణయ్య, వి.అక్కయ య్య, ఆర్.శీనయ య్య, బి.కోటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నగేష్, డివైఎఫ్ఐ నాయకులు వై.సైదులు, ఎం.నాగేశ్వరరావు, తిరుపతయ్యలు నేరేడుచర్ల పట్టణంలో జెండాలతో తోరణాలు, ఫ్లెకీ స్లు, స్వాగత ద్వారాలతో ముస్తాబు చేస్తున్నారు.

## నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నేరేడుచర్లరూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డయాలసిస్ రోగులు కోరుతున్నారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, పెన్‌పాడ్ మండలాల ప్రజల అవసరాలు తీర్చడానికి డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. స్థానిక శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపిఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టి సారించి డయాలసిస్ కేంద్రం ఏ రా ్పటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్వచ్ఛతా రన్‌ను నిర్వహించండి

భువనగిరి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :

ఈ నెల 19న వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా రన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే స్వచ్ఛతా రన్ యొక్క లక్ష్యం మరుగుదొడ్డి వినియోగం, సురక్షితమైన పారిశుధ్యం దృష్ట్యా పరి శుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడీ స్కూల్స్ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం 100 శాతం వినియోగంలోకి వచ్చే విధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా మెడికల్ కిట్స్, టీషర్ట్స్, సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛతా రన్ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్‌హెచ్‌జి మహిళలు అన్ని విభాగాల ఉద్యోగులు అంగన్‌వాడి, ఆశ, ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు.

## అంగన్‌వాడి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

భువనగిరి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



ఈ నెల 20,21 తేదీల్లో రాయగిరి సోమ రాధాకృష్ణ ఏసి ఫంక్షన్‌హాల్ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు జరుగనున్నాయని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండులు పేర్కొన్నారు. శుక్రవారం రోజున స్థానిక సుందరయ్య భవన్‌లో మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల కాలంలో యూనియన్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో ఐసిడిఎస్ స్కీమ్‌కు నిధులు తగ్గిస్తూ ప్రయివేటీకరణ చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనిభారం తగ్గించాలని జిఓ నెం.14,19లను సవరించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :

ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్‌లో డిసెంబర్ 5,6 తేదీల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పరిణామాల దృష్ట్యా దేశ, రాష్ట్ర, జిల్లా యువతకు రాజకీయ చైతన్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



పురపాలక కేంద్రంలోని లక్ష్మణ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో రజతోత్స భవనంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాజన సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు పాండురంగం అధ్యక్షతన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు సీత రాములు, అధ్యక్షులుగా గంజి బస్వలింగం, ఉపాధ్యక్షులు జోగు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం కృష్ణ, సహాయ కార్యదర్శిగా చక్రాల నర్సింహ, కార్యవర్గ సభ్యులుగా ఈపూరి బాలయ్య, బారత హరిశంకర్, గుండు బాల్‌నర్సింహ, అంబటి బానుచందర్, తడక రాజు, సీత పాండు, సీత కృష్ణ, బోగ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశం, కర్నాటి పాండు, సీత వెంకటేశం, బోగ చంద్రశేఖర్, కర్నాటి రవి, కర్నాటి అరవింద్, నోముల గణేష్‌లు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పథకం దేశానికే ఆదర్శం

వలిగొండ, నవంబర్ 18 (ప్రభాతవార్త) :

కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని స్థానిక శాసన సభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యు శాఖ ఆధ్వర్యంలో స్థానిక దేవిశ్రీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా పథకం ప్రవేశపెట్టి అమలు పర్చి పేద ఆడబిడ్డలను కన్న తల్లిదండ్రుల బారిట వరంగా నిలిచిందన్నారు. ఆడపడుచులకు కేసిఆర్ పెద్దన్నలాగ పెళ్లికి, కట్నంగా ఇస్తున్న పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు, వైస్ ఎంపిపి ఐతరాజు, ఉమ, బాల్‌నర్సింహ, స్థానిక సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసి పల్లెర్ల బాగ్యమ్మ రాజు,



కుందారపు యశోధ, కొమురయ్య, మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కొనపురి కవితారాములు, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, మద్దెల మంజుల, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఇటుకాల చిరంజీవి

అడ్డగూడూర్, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



మండలంలోని కోటమర్తి గ్రామంలో ఇటీవల ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం కావడంతో పాటు గాయాలపాలైన పాశం యాదగిరి అనే యువకులు చికిత్స పొందుతూ మృతిచెందడంతో ఆ కుటుంబ సభ్యులను ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటి సభ్యులు టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకాల చిరంజీవి మృతుని చిత్రపటానికి పలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాశం యాదమ్మ, సత్యనారాయణ, సర్పంచ్ బాలయ్య, చౌల్ల రామారం సర్పంచ్ జోసి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చేడె మహేందర్, శ్రీను, సైదులు, బయన్న, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణి

మోటకొండూర్, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



మండల కేంద్రానికి చెందిన గొగికర్ చక్రపాణికి రూ.60 వేల సిఎం సహాయ నిధి చెక్కు మంజూరు కాగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో మాజి మండల సెక్రెటరీ సిరబోయిన నర్సింగ్ యాదవ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, బొలగాని మోహన్ గౌడ్, బాల్ల సిద్దులు, జీవిలికపల్లి వెంకటేష్, బొద్దు ఉప్పలయ్య, మేడి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## సోలిపురం అనసూయమ్మ సంతాప సభ

వలిగొండ, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



మండలంలోని మాందపురం గ్రామానికి చెందిన సోలిపురం మాణిక్యారెడ్డి బార్య అనసూయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం జరిగిన సంతాప సభలో దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మెదక్ ఎంపి పొట్ట ప్రభాకర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డిలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి, ఎంపిటిసి మోటె నర్సింహ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ ఎన్నిక

అడ్డగూడూర్, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టడంతో అవిశ్వాసం అమోదించడంతో కాళిగా ఉన్న ఉపసర్పంచ్‌కు శుక్రవారం ఎంపిడిఓ ఎన్నిక నిర్వహించారు. ఉపసర్పంచ్‌గా చుక్క బాబు, వార్డు సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు గుండాల ఎంపిపి రిజర్నింగ్ అధికారిగా ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఎంపిఓ ప్రేమలత, గ్రామ సర్పంచ్ రజిత, వార్డు సభ్యులు సమ్మెట స్వామి, కాపర్తి వీరస్వామి, సోలిపురం నవీన్‌రెడ్డి, రేఖల హేమలత, దండెపల్లి నర్సమ్మ పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్, నవంబర్ 18 (ప్రభాతవార్త) :

నేడు ఆలేరులో జరగబోయే ప్రజా దర్బార్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే ప్రజా దర్బార్ కార్యక్రమాలను మండల ప్రజలు పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## మహాసభకు తరలిన కార్మికులు

చిట్యాల, నవంబర్ 18 (ప్రభాతవార్త)

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు హన్మకొండలో జరుగుతున్నాయి ఈ బహిరంగ సభకు చిట్యాల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తరలివెళ్లారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ జెండాను ఊపి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పట్టణంలో కోడి కూత కేయక ముందే లేచి పనిలో నిమగ్నమై రాత్రనకా, పగలనకా కష్టపడి పనిచేస్తున్నారన్నారు. పెరిగిన నిత్యవసరాల ధరలకనుగుణంగా వారికి కనీస వేతనంగా రూ. 26 వేలు చెల్లించాలని, సంవత్సరాల తరబడి పనిచేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో ఈ సభను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మహాసభకు వెళ్లిన వారిలో లక్ష్మయ్య, మేడి శోభ, పాల శంకర్, జిట్ట మణమ్మ, పాల యమున, పిల్లి కవిత, పాల వరలక్ష్మి, బోడ అలివేలు, శివమ్మ, ధనలక్ష్మి, నాగిరెడ్డి, లింగస్వామి, నరేష్, నగేష్‌లు ఉన్నారు.

## కనకదుర్గ గుడి చైర్మన్‌గా సత్యనారాయణ

చిట్యాల, నవంబర్ 18 (ప్రభాతవార్త)

చిట్యాల మున్సిపాలిటీలోని శ్రీ కనకదుర్గ దేవాలయం నూతన చైర్మన్‌గా వీలా సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శీలా సత్యనారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన డైరెక్టర్లుగా గంజి వెంకటేశం, బుద్దా విమల కృష్ణమూర్తి, జిట్ట శేఖర్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, పోకల అచ్చాలు, వరకాంతం నర్సింహారెడ్డిలు నియమితులయ్యారు.

# దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, ప్రభాతవార్త: వరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని దేవరకొండ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ తెలిపారు, శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో రూ .50 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు, పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ



పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని అన్నారు, పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు, పట్టణాలలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే దృఢ సంకల్పంతో పట్టణ ప్రగతి ,హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరం దాస్ లక్ష్మమ్మ కృష్ణయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రహత్ అలీ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు ఇలియాస్ పటేల్, టిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# నగదు బదిలీ చేయకుంటే గొల్లకురుమల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాకతప్పదు

పెన్‌పహాడ్, ప్రభాతవార్త: నగదు బదిలీ చేయకుంటే గొల్ల కురుమల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో సత్య ఫంక్షన్ హాల్ లో గొర్రెల మేకల పెంపకందారుల సంఘంమండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి అనంతరం మండల ప్రథమ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా కార్యదర్శి వీరబోయిన రవితో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ 2017 జూన్ 20 న తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు మాట్లాడుతూ తెలంగాణలో మాంసం ఉత్పత్తిలో చాల వెనుకబడి పోయామని మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలనుండి అనేకమైన గొర్రెలు మేకలు దిగుమతి అవుతున్నాయి కావున అక్కడి రాష్ట్రములోని గొర్రెల కాపరులు ఆర్థికంగా మన డబ్బులతో వారు అభివృద్ధి చెందుతున్నారని. రాష్ట్రములోని గొల్లకూరుమల కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన వారిని మొదలు కొని ముసలి వారి వరకు ఒక్క కుటుంబంలో ఎంతమంది మగవాళ్ళు ఉంటే అంతమందికి గొర్రెల పంపిణీ చేపట్టి తెలంగాణలోని



గొల్లకూరుమలను కోటీశ్వర్లు చేస్తానని. గొర్రెలు మేత మేయుటకు గ్రామాలలోని మమీడి తోటలు. పండ్ల తోటలలో మేతగడ్డికి ప్రభుత్వం గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని ముందు మన రాష్ట్రములో ఉన్న గొర్రెలకు ఉచితంగా (ఇన్సూరెన్స్)బీమాపథకం చేస్తామని ఉపాధి హామీ ధ్వారా గొర్రెలకు షెడ్స్ నిర్మాణం చేసేస్తామని అక్కడి నుండి వచ్చే గొర్రెలకు అక్కడే ఇన్సూరెన్స్ చేస్తేనే లారీలలో డీసీయం లలో వస్తుంటే చనిపోతే వెంటనే గొర్రెకు బదులుగా గొర్రెలు ఇస్తాను అని ఒక్క యూనిట్ కు మూడు క్వింటల్ల దాణ బస్తాలు అదవిలో గొర్రెలకు జ్వరం వస్తే గొర్రెల కాపరి ఇంటికి పోయి వచ్చేసరికి గొర్రెలు భారీ ప్రమాదంలోకు పోతాయని. అని ఒక్క యూనిట్ కు ఒక్క మందుల కిట్టు ఇస్తానాని గొర్రెలపంపిణీ ప్రారంభం రోజున స్వయంగా ముఖ్య మంత్రిగారు హామీలిచారని. మొదటి విడుతలో ముసలి గొర్రెలు. చిన్నపిల్లలు పంపిణీ చేశారని. గొర్రెలు పంపిణీలో కొంతమంది డాక్టర్ లు. కొంతమంది లీడర్స్ మాత్రమే బాగుపడ్డారు కాని గొల్లకురుమలు మాత్రం బాగుపడలేదు అని గొర్రెల పంపిణీ లో అనేక అక్రమాలు జరుతున్నాయని ఇక రెండోవిడుత గొర్రెల పంపిణీకి రెండోసారి అధికారంలోకి రావడానికి గొల్లకురుమలచే డీడీలు తీపించి ఐదు సంవత్సరాలు గడిచిన గొర్రెలు పంపిణీ చేయలేకపోయారని రాష్ట్రములో ఉపఎన్నికలు వచ్చినకాడ గొర్రెలు పంపిణీ చేసుడు తరువాత మల్లి అదేతంతుగా వ్యవహరించిన తీరు ప్రజలందరికి తెలుసనీ అన్నారు గొల్ల కురుమలు అభివృద్ధి కావాలంటే కచ్చితంగా నగదు బదిలీ చేస్తేనే తప్ప వేరే మార్గం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, ఉప ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టపల్లి హనుమయ్య, మున్న కొములయ్య, లొడంగి సంజీవరావు, కన్నెబోయిన ఎర్రయ్య, కోమ్మనబోయిన నాగరాజు, బడేటి గోపయ్య, గొర్ల అంజయ్య, గొర్ల నాగరాజు, పేర్ల సోమయ్య, పేర్ల సైదులు, బొల్లం లింగయ్య, కట్ల బిక్షం, మెంతబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



తుంగతుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త: గ్రంథాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రంథాలయం కమిటీ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థులను గ్రంథాలయం వైపు దృష్టి సారిచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య, పంచాయతీ కార్యదర్శి భీమారెడ్డి వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వెంకటేశ్వర్లుపై దాడి చేసిన వారిని శిక్షించాలి



తుంగతుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త: తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బైరబోయిన వెంకటేశ్వర్లు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తుంగతుర్తి మండల డి జే ఎఫ్, టి యు డబ్ల్యు హెచ్ 143 సంఘాల జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ సూరారపు పుష్పకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, ఇరుగు సైదులు, ఒరుగంటి సుభాష్, అశోక్ కొండగడుపుల ఎల్లయ్య, బొమ్మరబోయిన శ్రీనివాస్, పోలేపాక రామచంద్రు, తడకమల్ల రమేష్, వంగాల వెంకన్న, తదితులున్నారు.

## నూతన మార్కెట్ డైరెక్టర్లకు సన్మానం



నాగారం, నవంబర్ 18, ప్రభాతవార్త: తిరుమలగిరి మార్కెట్ పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవము సందర్భంగా , వైస్ చైర్మన్ రామిరెడ్డి , మార్కెట్ డైరెక్టర్లు మంచినీళ్ల మహేందర్,మల్లయ్య, నర్సయ్య , సన్మానించిన టి.ఆర్.యస్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణి- వెంకన, గుండ గాని అంబయ్య గౌడ్, కేశగానీ అంజయ్య, దామల బాలమల్లు,చిల్లర చంద్రమౌళి , పొదిల రమేష్,సర్పంచులు సుధాకర్, నర్సింహారెడ్డి ,సాలయ్య, ఎంపీటీసీ వడ్డే పరుశరాములు, మండల సెల్ ఉపాధ్యక్షుడు చిలుకూరి చిరంజీవి , గ్రామ శాఖ అధ్యక్షులు గొడిశాల యాదగిరి, బండగొర్ల ఎల్లయ్య, పేరాల నవీన్,, మామిడి సోమయ్య గంట నర్సింహారెడ్డి,వడ్లకొండ వెంకన్న,సత్తిరెడ్డి,యాదగిరి, తిగుళ్ల యాదగిరి, రామచంద్రు సందీప్, బాలరాజు,వెంకన్న నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## జెట్టి సినిమా తిలకించిన ఎమ్మెల్యే రవీంద్ర



దేవరకొండ, నవంబర్ 18, ప్రభాతవార్త: దేవరకొండ పట్టణంలో శుక్రవారం మనోజ్ థియేటర్‌లో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ జెట్టి సినిమాను తిలకించారు, గ్రామీణ యువకులు సినీ రంగంలో రాణించాలని అన్నారు, సినీ కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు, ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకూర వరమేష్, నియోజకవర్గం టిఆర్ఎస్వి అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, మేడి వెంకటేష్, మహేష్ తదితరులు ఉన్నారు,

## అర్హులందరికీ దళిత బంధు అందించాలి

నాగారం, నవంబర్ 18, ప్రభాతవార్త: నియోజకవర్గం లోని అర్హులందరికీ దళిత బంధు అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డేపల్లి రవి అన్నారు. శుక్రవారం పస్తాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో చేరితేనే దళిత బంధు అందిస్తామని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇండ్లు మూడెకరాల భూమి పంచడంలో విఫలం అయిందని అన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది



సూర్యాపేట, నవంబర్ 18, ప్రభాతవార్త: దేవాలయాల దర్శనాల వల్ల ఆధ్యాత్మికత పెంపొంది మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా చేస్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా టిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. శుక్రవారం అరవపల్లి మండలం తిమ్మాపురం లో వేంచేసి ఉన్న శ్రీ సూర్య దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కార్యసిద్ధి వీర హనుమాన్ దేవాలయ నిర్మాణం నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఎంతో విశేషమైన సూర్య దేవాలయాన్ని సూర్యాపేట జిల్లాలో నిర్మించడం అభినందనీ యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ సమన్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. సూర్య దేవాలయ దర్శనానికి తెలంగాణ నుండి కాకుండా పలు రాష్ట్రాల నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో రావడంతో ఆధ్యాత్మిక శోభసంచరించుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య దేవాలయం కమిటీ సభ్యులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు గుండా యాదగిరి గుండా చంద్రశేఖర్ గుండా రమేష్ గుండా ప్రభాకర్ గుండా హరినాథ్ లక్ష్మీ కవిత సంజయ్ కస్తూరి నవీను వెంకటేష్ సందీప్ భిక్షం కళ్యాణ్ పాల్గొన్నారు.

# మహాయజ్ఞంలా అభివృద్ధి, సంక్షేమం

**- వివిధ పార్టీల నుండి 150 మంది టిఆర్ఎస్‌లో చేరిక- రూ.3,670 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు**

### - ఎమ్మెల్యే సైదిరెడ్డి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 18 (ప్రభాతవార్త)*

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మహాయజ్ఞంలా కొనసాగుతుందని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీల నుండి సుమారు 150 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరగా ఈ సందర్భంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గులాబి కండువాలు కప్పి ప్రసంగిస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.3,670 కోట్ల వ్యయంతో అన్ని రంగాలలో పనులు చేపట్టి అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో గణనీయమైన అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ పథకాలలో దళారులతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధిపొందుతుందన్నారు. హుజూర్‌నగర్‌లోని రామస్వామిగుట్ట వద్ద ఉన్న





డబల్ బెడ్‌రూం గృహాల మరమ్మతుల కోసం రూ.65 కోట్ల ప్రతిపాదనలు పంపించగా ప్రస్తుతంరూ.30 కోట్లు మంజూరు చేశారని, మిగిలిన మరో రూ.35 కోట్లు త్వరలో మంజూరు చేయనున్నట్లు దీంతో డబల్ బెడ్ రూం ఇండ్లు మరమ్మతులు చేసి నిరుపేద ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఉప్పెనలా టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరం కలిసి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతగాని మారయ్యగౌడ్, శివాజీనగర్‌కు చెందిన భవాని యూత్ నాయకులు నగేష్, మల్లయ్య, హుజూర్‌నగర్‌రోడ్డు, గరిడేపల్లి, పొనుగోడు రోడ్డులోని ఆటో యూనియన్‌కు చెందిన భిక్షం, కొప్పుల శ్రీను, నాగెల్లి సైదులుతో పాటు యూత్ నాయకులు కలీం, ఆర్ఎంపి ఉపేందర్‌ల ఆధ్వర్యంలో సుమారు 150 మంది టిఆర్ఎస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య,టిఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి రాములు, కొణతం ఆదిరెడ్డి, ఇంజమూరి రాజేష్, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, శ్రీను, శ్రీకాంత్, వెంకన్న, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్నికొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి



*హాలియా, (ప్రభాతవార్త). నవంబర్ 18:*

రైతులు తాము పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ప్రాథమిక సహకార సంఘం కొత్తపల్లి చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి సంతోషి అన్నారు. శుక్రవారం అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తక్కువ ధరలకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటయ్య, నాయకులు యడవల్లి విజయేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య వెంకట్‌రెడ్డి, మదన్‌రెడ్డి, సీతవో రావుల సత్యం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు మహాఅన్నదానం

*హాలియా, (ప్రభాతవార్త). నవంబర్ 18:*

హాలియా మున్సిపాలిటీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం టీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వాములకు అన్నదానాన్ని వడ్డించారు. అనంతరం సంఘం నిర్వాహకులు రంజిత్‌యాదవ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోహన్‌రావుగురుస్వామి, మురళిగురుస్వామి, అయ్యప్ప, హనుమాన్, భవాని, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద స్థలంలో ఎంపిపి ఇంటి నిర్మాణం కూల్చివేత

*హుజూర్‌నగర్‌టౌన్ (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ లే అవుట్ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ ఇంటిని అధికారులు శుక్రవారం కూల్చివేశారు. అధికారులకు అడ్డుతగిలిన ఎంపిపి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఎంపిపి గూడెపు శ్రీనివాస్ రెండు సంవత్సరాల క్రితం పట్టణంలోని చైతన్య కాలేజీ సమీపంలోని ప్లాట్‌నెం.31లోని 150



గజాల స్థలంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. ఆ సమయంలోనే మున్సిపల్ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టారని అధికారులు అడ్డుకున్నారు. మున్సిపల్ స్థలం అంటూ అధికారులు, కాదని ఎంపిపి మధ్య వివాదం నెలకొంది. దీంతోఎంపిపి కోర్టును ఆశ్రయించాడు. దీంతో నిర్మాణం ఆగిపోయింది. మళ్లీ ఇంటి నిర్మాణం పనులు జరుగుతున్నాయని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, టిపిఓ శశికుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, జెసిబిలు,సిబ్బందితో వచ్చి నిర్మాణం కూల్చివేతకు యత్నించగా నాకు కోర్టు ఆర్డర్ ఉందని ఎంపిపి శ్రీనివాస్ కుమారుడు ఇంటి ముందు బైఠాయించారు. దీంతో పోలీసులు ఇరువురిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

*నూతనకల్, నవంబర్ 18, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన తిప్పర్తి జస్వంత్ ఆరవ తరగతిలో నవోదయ పాఠశాల కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ శుక్రవారం తెలిపారు ఈ విద్యా సంవత్సరం ఫిబ్రవరిలో ప్రవేశ పరీక్షలు రాయగా నవోదయ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల తెలిపారు మొదటి జాబితాలో ఇదే పాఠశాలకు చెందిన పరాల వినయ్ సీటు సాధించగా రెండవ జాబితాలో యశ్వంత్ ప్రవేశం పొందినట్లు తెలిపారు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు నవోదయ ఎంపిక అవడం పట్ల సహకరించిన సిబ్బందికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల సిబ్బంది యాదగిరి సందీప్ రాజేశ్వరి సాయిరాం శ్రీలత తదితరులు విద్యార్థులను అభినందించారు.

# దేవాలయాలతో ఆధ్యాత్మిక శోభ: ఎమ్మెల్యే సైదిరెడ్డి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 18 (ప్రభాతవార్త)*

దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణం పునః ప్రారంభ పనుల సందర్భంగా నిర్వహించిన సంప్రోక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేద పండితులు మోలుగు శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అఖండదీపాన్ని



వెలిగించారు. దేవాలయ నిర్మాణానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థలదాత కొణతం కృష్ణారెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శిచిత్తలూరి పెద సైదులు, సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి రాములు, కొమ్మరాజు వెంకట్, అయ్యప్ప స్వాములు చిన్నపల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీను, అయిల శ్రీను, యారవ సురేష్, మహేష్, సైదులు, మోహన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, మల్లేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతికపై అవగాహన కలిగి ఉండాలి



*హుజూర్‌నగర్ నవంబర్ 18 (ప్రభాతవార్త)*

పట్టణంలోని స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాలస్థాయి ప్రశ్న పత్రాన్ని రిటైర్డ్ మండల విద్యాధికారి ఎంబి.దేవదానం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతికత పట్ల అవగాహన పెంచుకొని దేశ పురోగతికి తోడ్పడాలని కోరారు. ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్ష మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.అబ్దుల్ లతీఫ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జనవిజ్ఞాన, శ్రీరాముల ఆంజనేయులు, కలకుంట్ల సైదులు, సిఆర్‌పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు నవంబర్ 18 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా కార్తీక శుక్రవారం సామూహికకుంకుమార్చనలు, పంచామృతాభిషేకములు, ఆకాశదీపోత్సవములు, దీప ప్రార్థనలు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి.

ఈ కార్యక్రమాలలో గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, నరగిరినాథుని నర్సింహాచార్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 18 (ప్రభాతవార్త)*



బూరుగడ్డ గ్రామంలోని పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గురుస్వామి యరగాని రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమం శరణుఘోషలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములందరు గురుస్వామి యరగాని రామస్వామిగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటి, సురభి సైదులు, యరగాని గురవయ్య, తోట సైదులు, మధు, ఉపేందర్, బాగయ్య, సమన్, మణికంఠ, కన్నెస్వాములు, అయ్యప్ప గురుస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నపిల్లల అత్యవసర విభాగాన్ని ప్రారంభిస్తున్న కంచర్ల

### కార్పొరేట్‌కు ధీటుగా వైద్య సేవలు





నల్లగొండ టౌన్ , నవంబర్ 18 ప్రభాతవార్త

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన చిన్నపిల్లల అత్యవసర విభాగాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ అస్పత్రిలో ప్రస్తుతం నెలకు 800 కాన్పులు జరుగుతున్నాయని వాటిని 1000కి పెంచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ల వల్లే ప్రభుత్వాస్పత్రులలో కాన్పులు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఒక కాన్పుకు లక్ష రూపాయలు ఖర్చు అయితే ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా కాన్పుతోపాటు మగ బిడ్డ పుడితే 12 వేలు, ఆడపిల్ల పుడితే 13 వేలు అందించి తల్లి బిడ్డను సురక్షితంగా ఇంటికి చేరవేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. త్వరలో ప్రభుత్వ ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ ఈ ఎంఆర్టి సేవలను మెరుగుపరుస్తూ విస్తృత పరుస్తామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించేందుకు వచ్చిన బంధువులు సిబ్బంది కేటాయించిన సమయా లలోనే రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**అనువనువును పరిశీలించిన ఎమ్మెల్యే......**

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి , డిఎంహెచ్ఓ కొండల్‌రావు ఆస్పత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజ కుమారితో ప్రభుత్వా స్పత్రిలోని అన్ని వార్డులని అణు వణువునా పరిశీలించి వార్డులలో కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. రోగుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రైవేటు అస్పత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్ట కుండా ప్రభుత్వ అసుపత్రిలోనే మెరుగైన సేవలు పొందాలని రోగులకు సూచిం చారు. రోగుల సహాయ కులకు ఆస్పత్రి ఆవరణలో రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నవజాత శిశువుల ఓపి కోసం నూతన బిల్డింగ్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ఆయారు చేయాలని సూపరిం టెండెంట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, చిన్నపిల్లల హెచ్ ఓ డి వందన ఉషశ్రీ, ఆర్ఎంఓ హేమలత, పిల్లల వైద్య నిపుణులు దామర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ విధానాలు ప్రపంచశాంతికి విఘాతం ....కె.వి.ఎల్




నల్లగొండ టౌన్ , నవంబర్ 18 ప్రభాతవార్త

మతతత్వ విధానాలు ప్రపంచానికి విఘాతం కలిగుతుందని, ఉగ్రవాదం, తీవ్రవాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగి ద్దామని ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ పిలుపునిచ్చారు. శుక్రవారం పీఆర్టియు భవన్ ఆల్ ఇండియా పీస్ అండ్ శాలిడారిటీ ఆర్గనైజేషన్ జిల్లా 3వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. మహాసభలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో జరుగుతున్న మతతత్వ విధానాలు ప్రపంచశాంతికి విగాథం కలిగిస్తున్నాయని, ఉగ్రవాదం, తీవ్రవాదం, మతోన్మాదాన్ని రూపు మాపేందుకు అందరూ కలిసికట్టుగా నడుం బిగించి పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఐప్సో సంఘం ప్రపంచశాంతి కావాలని, దేశాల మధ్యన యుద్ధం వద్దని, ఇప్పటికే ప్రపంచ యుద్ధాలతో లక్షలాది మందిని కోల్పోయి మానవ వినాశానికి కారణమైందని, ఇలాంటి యుద్ధాలు జరగడానికి సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానమే ప్రధాన కారణమని అమెరికా లాంటి దేశాలు ఆయుధాల వ్యాపారం కోసం సామ్రాజ్య వాద ఉనికి కోసం పెద్దన్న పాత్ర పోషించి తాను చెప్పినట్లు వినాలని చూస్తుందని అన్నారు. సిపిఐ జిల్లా యకార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశాల మధ్య ప్రజల శాంతి స్నేహం పెంపొందించడం, పర్యావరణం మనోహక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యం సెక్యులరిజం, సార్వ భౌమాధికారం కోసం కృషి చేయాలని కోరారు. మహాసభకు ఐప్సో జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి, అనంతుల శంకరయ్య, అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్వి యాదవ్, కాంగ్రెస్ నాయకులు దేవ నరేందర్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటి చైర్మన్ గుజ్జం వెంకట్ రెడ్డి ఐప్సో నాయకులు యాదయ్య, డా॥పి.వి.ఎన్ మూర్తి, ఏ.ఏ.ఖాన్, అలెగ్జాండర్, ఏకోనారాయణ, నేతి యాదగిరి, ముత్యాలు, కస్తాల వెంకన్న, నిమ్మల భీమార్జున్ రెడ్డి, చలం , పాండురంగారావు, స్వప్న, ప్రద్యుమ్న రెడ్డి, వివిధ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

### డిఎల్‌పిఓ లక్ష్మీనారాయణ



కట్టంగూర్, నవంబర్ 18 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని నల్లగొండ డిఎల్పిఒ లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. మండలంలోని పామనగుండ్ల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం సందర్శించారు. గతంలో ఇక్కడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన జయసుధ తనను స్థానిక సర్పంచి దూషించారని రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం డిఎల్పిఒ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. సర్పంచి, గత పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు ద్వారా వివరాలు సేకరించి నివేదికను తయారు చేసి కలెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా డిఎల్ పిఒ తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్పిఒ మాట్లాడుతూ ప్రతి నెలలో గ్రామ పంచాయతీ సమావేశాన్ని నిర్వహించాలని, రెండు నెలల లోపల గ్రామసభ పెట్టాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ లో మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, స్థానిక సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, ఉపసర్పంచి చెరుకు నర్సింహ, డిఎల్పిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ముశం భవాని పాల్గొన్నారు.

# మినీస్టేడియాన్ని సందర్శించిన జిల్లా స్పోర్ట్స్ మేనేజర్

నకిరేకల్, నవంబర్ 18 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ మొహమ్మద్ మక్బూల్ అహ్మద్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలిసి నకిరేకల్ మినీస్టేడియం మొత్తం ధ్వంసం చేస్తున్నారని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం నకిరేకల్ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. వెంటనే కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని పోయి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాటా డుతూ నకిరేకల్‌ను ఆదర్శ మునిసిపాలిటీ అంటున్న ఎమ్మెల్యే ఉన్న వాటిని ధ్వంసం చేయడం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్‌గౌడ్, కందగట్ల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యం.డి .యూసుఫ్, యూత్‌కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, ప్రమోద్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

# పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని టేకులగూడెంలోని పలు వీధుల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని ఒగోడు గ్రామంలో వైకుంఠ దామం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ముచ్చటించారు. గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సిఎం పెద్ద దిక్కుగా ఉండి, 2016/-, 3016/- ఆసరా పెన్షన్స్ అందిస్తున్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ తో పుష్కలంగా పంటలు పండుతున్నాయి. రైతు బంధు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాద ధనలక్ష్మీనగేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ధన్యవాదాలు

నార్కట్‌పల్లి , నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోటకూర వినోద్ కు ఈ నెల 5 న కుమారుడు జన్మించగా నవజాత శిశువు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని గ్రామస్తులు అతనికి ఆర్థిక సహాయం చేశారు కానీ మరింత సహాయం కావాల్సి ఉందని గ్రామ ఉపసర్పంచ్ వద్ద భూపాల్ రెడ్డి ద్వారా తెలుసుకున్న కోమటిరెడ్డి వెంటనే వారికి 50000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యసేవలను అందించాలని కోరారు. పసి బిడ్డ మెరుగైన వైద్యానికి తోడ్పడి తన ఉదార హృదయాన్ని చాటుకున్న కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి మరియు ఆర్థిక సహాయాన్ని అందించి గ్రామస్తులకు తమ వందనాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి వెంకటేష్, ఉమేశ్ తదితరులు.

# ఛలో హైద్రాబాదును విజయవంతం చేయాలి

నల్లగొండ టౌన్ , నవంబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 26న హైదరాబాదులో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాట దినోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. వికలాంగులు, వృద్ధులు, వితంతుల పింఛన్లను రూ.3016 నుండి 6000లకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా ఉంచి సహకార సంస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. 2016 వికలాంగుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరికె శ్రీనివాస్, కార్యదర్శి నారపాక శేషగిరి, ఉపాధ్యక్షురాలు రెడ్డి మాని ఇందిర, స్వప్న, బి.మణెమ్మ, నాయకులు వెంకన్న, ప్రకాశ్, సైదులు, విజయ్, ముత్యాల సైదులు, అంజిబాబు, యాదగిరి, లింగయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఆర్డీఓగా చెన్నయ్య

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 18 (ప్రభాతవార)

మిర్యాలగూడ ఆర్డీఓగా బి.చెన్నయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆర్డీఓగా పనిచేసిన రోహిత్‌సింగ్ డిప్యూటి స్పెషల్ కలెక్టర్‌గా పదోన్నతిపై నల్లగొండ సిసిఎల్ బదిలీపై వెళ్లారు. కాగా గ్రూప్-2 ద్వారా రెవిన్యూశాఖలో ఉద్యోగ బాధ్యతలు మొదలు పెట్టిన చెన్నయ్య వరంగల్, ఖమ్మం జిల్లాల్లో తహశీల్దార్‌గా పనిచేసి 2017లో హుజురాబాద్ ఆర్డీఓగా అనంతరం సిద్దిపేట డిఆర్వోగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యోగ బదిలీలో భాగంగా మిర్యాలగూడ ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యేను కలిసిన ఆర్డీఓ మిర్యాలగూడ ఆర్డీఓగా బాధ్యతలు తీసుకున్న చెన్నయ్య ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు, తహశీల్దార్ అనిల్‌లున్నారు. మర్యాద పూర్వకంగా ఆర్డీఓను కలిసిన ఉద్యోగులునూతనంగా ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన చెన్నయ్యకు మర్యాద పూర్వకంగా మిర్యాలగూడ తహశీల్దార్ అనిల్, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యాలయ ఉద్యోగులు, రెవిన్యూ డిఐ బాలాజీ, డిప్యూటి తహశీల్దార్ హాజీ, సీనియర్ అసిస్టెంట్





## ఉచిత అల్పాహార వితరణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**-మిర్యాలగూడ టూటౌన్ సిఐ సురేష్‌కుమార్**

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 18 (ప్రభాతవార)

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిత్య ఉచిత అల్పాహారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మిర్యాలగూడ టూటౌన్ సిఐ నిగిడాల సురేష్‌కుమార్ అన్నారు. ఏరియా ఆసుపత్రిలో మిల్స్ అండ్ వీల్స్ ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని పదవ రోజు శుక్రవారం ప్రారంభించి సిఐ మాట్లాడుతూ పేద వారికి సేవ చేసే లయన్ మిత్రులందరిని అభినందించారు. ఆసుపత్రిలో 250మంది రోగులకు వెంట వచ్చిన సభ్యులు ఉచిత అల్పాహారం లయన్ తీగల మోహన్‌రావు డిస్ట్రిక్ గవర్నర్ అబాయి ఉదయ్ భాస్కర్ కోడలు నవ్యల మ్యారేజ్ యానివర్సరీ సందర్భంగా దాతగా ముందుకొచ్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్‌చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, ఏచూరి భాగలక్ష్మి, డాక్టర్ రాజు, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, లింగయ్య, రామకృష్ణారెడ్డి, కోల సైదులు, మురారి, ప్రతాప్, చైతన్య, దేవిప్రసాద్,




## పోడుభూముల దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలి

**మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి**

అలగడప(మిర్యాలగూడ రూరల్),నవంబర్ 18 (ప్రభాతవార)

పోడుభూములకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు జాగ్రత్తగా పరిశీలించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని అలగడప, జాలుబావితండా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పోడుభూముల పట్టా కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన పనులను సమీక్షించారు. ఆయా గ్రామాల్లో వచ్చిన 157 దరఖాస్తుల్లో 140 పరిశీలన పూర్తయిందని, ఆయా పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. మిగిలి ఉన్న 17 దరఖాస్తులను సమగ్రంగా నిశితంగా పరిశీలించాలని, త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. దరఖాస్తుదారుల వివరాలను యాప్‌లో కూడా పొందుపరచాలని కోరారు. ఆమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌లున్నారు.



## మహిళా ప్రాంగణం భవనాలు అద్దెకు

నల్లగొండ(కలెక్టరేట్), నవంబర్ 18 (ప్రభాతవార్త)

నల్లగొండ పట్టణంలోని మహిళా ప్రాంగణం(దుర్గాబాయి మహిళా శిశు వికాసకేంద్రం)లో ఖాళీగా ఉన్న భవనాలను అద్దెకు ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థల నల్లగొండ జిల్లా మేనేజర్ ఎ.అనిత శుక్రవారం తెలిపారు. మహిళా ప్రాంగణంలోని భవనాలు ఎలాంటి శిక్షణలు లేకుండా ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. భవనాలను అద్దె ప్రాతిపదికన కేవలం మహిళలకు సంబంధించిన కోచింగ్ సెంటర్, ట్రైనింగ్ ఇనిస్ట్యూషన్ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, ఏజెన్సీ, ఎన్‌జిఓ సంస్థల ఏర్పాటుకు అద్దెకు ఇవ్వడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు సెల్: 7660022516, 08682-244416 నెంబర్లలో సంప్రదించాలని

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 18 (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ సంఘటన మిర్యాలగూడ మండలం టీక్యాతండా ప్రధాన రహదారిపై ఈనెల 17న చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ రాంమూర్తి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బి.అన్నారం గ్రామానికి చెందిన కాతోజు పోతులూరాచారి (60) ద్విచక్రవాహనంపై మిర్యాలగూడకు వచ్చి పనులు ముగిశాక తిరిగి స్వగ్రామం బయలుదేరాడు. ఈ నేపథ్యంలో టీక్యాతండా సబ్‌స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు 108తో పాటు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మధ్యలోనే మృతి చెందాడు. ఈ విషయమై ద్విచక్రవాహనం అదుపు తప్పి, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టినట్లు మృతుని కుమారుడు పాండురంగాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, నవంబర్ 18 (ప్రభాతవార్త)

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కురుపాటి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 10 వేలను గ్రామ యువకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, ఉయ్యాల నరేష్, నరేష్, దోటి భిక్షం, జానయ్య, నర్సింహ, గోపాల్, మర్రి అశోక్, కోరబోయిన వెంకటేష్, జనపాల శ్రీనివాస్, సుగురి శ్రవణ్‌కుమార్, కురుపాటి భూషయ్య పాల్గొన్నారు.



## అర్వింద్ ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య: బిజెపి

మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 18 (ప్రభాతవార)



నిజామాబాద్ ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం పట్ల మిర్యాలగూడ బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌లు మాట్లాడుతూ ఎంపి అరవింద్ ఇంటిపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసి వారి తల్లిని నెట్టి వేయడం సరైంది కాదన్నారు. లిక్కర్ స్కాంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత తన గుండాలను ఉసిగొల్పి దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. బిజెపి వస్తున్న ఆదరణ ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని, ప్రజలు తిప్పి కొడతారని పేర్కొన్నారు. వారి వెంట ఎడ్ల రమేష్, దొండపాటి వెంకట్‌రెడ్డిలున్నారు.

## మినీ లారీల్లో తరలిస్తున్న 94గోవుల పట్టివేత

**-మిర్యాలగూడ వన్‌టౌన్ సిఐ రాఘవేందర్**

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 18 (ప్రభాతవార)



రెండు మినీలారీల్లో కబేళాలకు తరలిస్తున్న 94 గోవులను శుక్రవారం మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వన్‌టౌన్ సిఐ రాఘవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపి నుండి రెండు బచర్ వాహనాల్లో 94 ఆవులను అక్రమంగా హైద్రాబాద్‌కు తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో ఆవులను హైద్రాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నట్లు తేలగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గోవులను కర్నూల్ జిల్లా వెల్దండ గ్రామంలోని గురునాథ్‌రెడ్డి గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ శివతేజ, సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలలో శ్రమదానం



మిర్యాలగూడ రూరల్, నవంబర్ 18 (ప్రభాతవార)

పట్టణంలోని 22వ వార్డు హనుమాన్‌పేట ప్రభుత్వ పాఠశాలలో బడి పరిశుభ్రత కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి గోవర్ధనాచారి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమదాన కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, సుందీప్, రాము, సంతోష్‌లు చేశారు. అనంతరం నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి 65 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణను సాధించుకొని ఈ రాబందుల చేతుల్లో తెలంగాణను బంధీని చేసినట్లుగా ఉందన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో తెలంగాణ వెనుకబడి ఉందని, ఆంధ్రపాలకుల చేతిలో అణిచివేయ బడుతున్నామన్నారు. పాఠశాలల్లో సరైన వసతులు లేక పరిశుభ్రత లోపించి పాములు, తేళ్లు వస్తున్నాయన్నారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం

## ఎంపి అరవింద ఇంటిపై దాడి హేయమైన చర్య ... నూకల నర్సింహ్మారెడ్డి

నల్లగొండ టౌన్ , నవంబర్ 18 ప్రభాతవార్త



హైదరాబాదులో ఉన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహ్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరవింద్ తల్లిపై దాడి చేయడం దురదృష్టకరమైన చర్య అని అన్నారు. ఒక ఎంపి ఇంటిపై దాడులు జరుగుతుంటే పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులు నిరసన తెలిపేందుకు ప్రయత్నించే నాయకులను నిలువరించే పోలీసులు ఇప్పుడు ఎక్కడా అన్ని ప్రశ్నించారు. పార్లమెంటు సభ్యుడైన అరవింద్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన చర్య కాదని అన్నారు, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపైన రాజకీయ విమర్శలు చేశాడు తప్ప వ్యక్తిగతంగా ఏనాడు బిజెపి విమర్శలు చేయదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దేశ ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా , బిజెపి జాతీయ నాయకులను అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు వీరయ్య, చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు ముర్రెశెట్టి నాగేశ్వర్ రావు, భూపాల్ రెడ్డి, శ్యాం, పెరిక ముని కుమార్, యాదగిరి, మహేశ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర, నవంబర్ 18 ప్రభాతవార్త:



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దవూర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పోతునూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంను పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాల నేదే సిఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పబ్బు గిరి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, రైతు కోఆర్డినేటర్ బోయ నరేందర్‌రెడ్డి, సంఘం సిబ్బంది, హమాలీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ-డీసీఎం ఢీకొని ఆరుగురికి గాయాలు

పెన్‌పహాడ్, నవంబర్18, ప్రభాతవార్త:





లారీ డీసీఎం ఢీకొని ఆరుగురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం సుధాకర్ పివిసి కంపెనీకి చెందిన డీసీఎం ప్రతిరోజు లాగానే గరిడేపల్లి మండలం అగ్రహారం గ్రామానికి చెందిన కూలీలను తీసుకొని సూర్యాపేట కంపెనీకి వెళుతూ మండల కేంద్రంలోని మూలమలుపు వద్ద డిసియం డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో అదే వేగంతో వెళ్లి వెనుకనున్న చెట్టుని ఢీకొంది. దాంతో డీసీఎం డ్రైవర్ చిత్తలూరి సర్వయ్యకు క్లీనర్ మధుకు అదేవిధంగా ఆరుగురు కూలీలకు గాయాలైనట్లు ఏఎస్ఐ తెలిపారు గాయాలైన వారిని చికిత్స నిమిత్తం 108 ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి. లారీ డ్రైవర్ షేక్ కరీముల్లా ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ చిత్తలూరి సర్వయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరికలు

చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త



చింతపల్లి మండల పరిదిలోని తీదేడు గ్రామానికి చెందిన తిరుమలి పాపయ్య కాంగ్రెస్ పార్టీ పిఏసిఎస్ డైరెక్టర్‌గా గెలిచి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టే అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో తిరుమలి పాపయ్య కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడీడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మరికొంత మంది తిరుమలి పాపయ్య ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడే టిఆర్ఎస్ పార్టీలో చేరిన తిరుమలి పాపయ్యను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేవరకొండ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడంతోపాటు కార్యకర్తలకు అండగా ఉంటూ సేవలందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గంలో 1 లక్ష 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు అండగా టిఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. పల్లెలను అభివృద్ధి పరచడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా రైతుబీమా, రైతు బంధు కార్యక్రమాలతో రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం చేయూతనందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టే అభివృద్ధి పథకాలు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా నిరుపేదలకు ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్, ఆర్థిక భరోసా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేయూతనందిస్తున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతను కలిగి ఉండి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశుసంక్షేశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ఉల్పాల శేఖర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సొనగంటి గోవర్ధనాచారి,

## నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి

**- ప్రొ.నాగేశ్వరరావు**

చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాల్ నగర కమిటి ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆలిండియా మహా సభల సందర్భంగా నూతన జాతీయ విద్యావిధానంపై ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ. నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం విద్యా రంగంలో అసమానతలు పెంచుతుందన్నారు. ఈ విద్యా విధానం అమలైతే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయడంలో భాగమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను పూర్తిగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టి నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ విద్యా విధానం వలన విద్యార్థుల్లో మత తత్వ భావజాలాలు నింపడానికి కేంద్రం పథకం ప్రకారం ఈ నూతన విధానం తీసుకు వస్తుందన్నారు. విద్యా సంస్థలలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి, తరగతి గదులను కలుషితం చేయడానికి ఈ విద్య విదానం దోహదం చేస్తుందన్నారు. పేద విద్యార్థులను చదివించి దేశాభివృద్ధిలో మేదస్సును భాగస్వామ్యం చేయాల్సిన ప్రభుత్వాలే విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసే విధంగా విద్యావిధానం తీసుకు వచ్చిందన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు అనుకూలంగా విద్యా విధానంను వారి ఇష్టారాజ్యంగా అమలు చేయాలని చూడటం సమంజసం కాదన్నారు. ఈ విషయమై విద్యార్థులు పెద్ద ఎత్తున నూతనవిద్యావిధానంపై కేంద్ర ప్రభుత్వం విరమించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవకుమార్, మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆలిండియా మహాసభలు హైద్రాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో 13 నుండి 16 వరకు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థి ప్రతినిధులు, మేధావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాల్ నగర్ కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు తరంగ్, అనంపల్లి జంగయ్య, సిద్ధు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములపై గ్రామ సభలు

మఠంపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త

పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల వివరాలను సేకరించిన రెవిన్యూ అధికారులు వాటిపై అభ్యంతరాలు తెలియజేయాలని మండలవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఎంపిపి ముడావత్ పార్వతి, ఎంపిడివో జానకిరాములు అధ్యక్షతన గుర్రంబోడు, కృష్ణతండా, మట్టపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల వివరాలను గ్రామసభలో తెలియజేశారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభల అనంతరం రెవిన్యూ అధికారులు పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల వివరాల పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రామారావు, పార్వతి రామారావు, ఎంపివో ఆంజనేయులు, కార్యదర్శులు చంద్రశేఖర్, యాకూబ్‌బాబా, జ్యోతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని స్వామివారికి నిత్య కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసిని ఆదరించండి

నార్కట్‌పల్లి , నవంబర్ 18 ప్రభాతవార్త

ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అమ్మనబోలు క్రాస్‌రోడ్డు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా ప్రయాణాలలో ఉపయోగపడుతున్న ఆర్‌టిసిని అందరూ ఆదరించాలని అన్నారు. సంస్థ అందిస్తున్న బస్‌పాస్‌లను సద్వినియోగపరుచుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో యాసిన్ అలీ, పరమేశ్వరులు, మదనా చారి, సుధాకర్, శ్రీనివాస్, యాదగిరి, సంతోస్, సాయినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు మెరుగైన బోధన నైపుణ్యాలను ఉపయోగించాలి

పెద్దవూర, నవంబర్ 18 ప్రభాతవార్త:

ప్రతి ఉపాధ్యాయుడు మెరుగైన బోధన నైపుణ్యాలను ఉపయోగించాలని మండల నోడల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఈ



సమావేశంలో ఫండమెంటల్ లెర్నింగ్ అండ్ న్యూమరసీ అనే అంశంపై చర్చించడం జరిగింది. టిఎంఎల్‌ను ఏలా ఉపయోగించాలో ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశంలో పలు పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో చదువుతోపాటు క్రీడలు అవసరం

భువనగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త :

విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని తద్వారా పోటీ తత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కేంద్ర విద్యాలయంలో 7 నుండి 10 తరగతి విద్యార్థులకు వార్షిక క్రీడాపోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ పోటీల్లో గెలుపు ఓటములే కాకుండా పాల్గొనడమే ముఖ్యమని శారీరకంగా కాకుండా మానసిక దృఢత్వంతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని అన్ని రంగాల్లో రాణిస్తారని, విద్యార్థి దశలో ప్రతీ ఒక్కరూ క్రీడల్లో



పాల్గొనాలని సూచించారు. విద్యార్థి దశలోనే ఎలాంటి వత్తిడి లేకుండా క్రీడలపై శ్రద్ధ పెట్టవచ్చని విద్యార్థి దశను ఆహ్లాదకరంగా ఆస్వాదించాలని, ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉందని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా రీజనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ స్థాయిలో పాల్గొని హర్షినీ రెడ్డి రీజనల్ స్థాయిలో జావిలింగ్ త్రోలో రజత పథకాలు సధించిన కుశాల్‌రెడ్డిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాలయ ప్రిన్సిపాల్ ప్రయారాణి, జాతీయ హాకి క్రీడాకారులు లియాకత్ అలీఖాన్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి ఉపెందర్‌రెడ్డి, యువజన అధికారి దనుంజయ్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, పేరెంట్స్ కమిటి సభ్యులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికలకు మంచాల పంపిణి

భువనగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త :

వాసవిక్లబ్ యాదాద్రి భువనగిరి ఆద్వర్యంలో వి104ఏ గవర్నర్ కోటగిరి రామకృష్ణ అధికార పర్యటన సందర్భంగా కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయంకు రూ.లక్ష విలువగల 25 ఐరన్ మంచాలు ఆర్యవైశ్య బాలికల హాస్టల్ కాచిగూడ వారి సహకారంతో మరియు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థినులకు రూ.25 వేల విలువ గల లర్నింగ్ మెటీరియల్, భవిత సెంటర్‌కు 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ సహకారంతో అందించారు. జోన్ చైర్మన్ బిక్కుమల్ల నాగేశ్వర్ రావు విజిట్ సందర్భంగా బాగాయత్ స్కూల్ నందు విద్యార్థులకు డిక్షనరీ అందించారు. ఈ



కార్యక్రమంలో డిఈఓ కే.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, ఎంఈఓ బచ్చు లక్ష్మినారాయణ, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, సెక్టోరియల్ అధికారులు జోసెఫ్, నిర్మల జ్యోతి, ప్రధానోపాద్యాయులు కోటేశ్వరరావు, క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మంచాల ప్రభాకర్, బల్లి సోమశేఖర్, తాటిపల్లి రవీందర్, బుస్స రమేష్, గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వివిద పోటీలు

భువనగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త :

జాతీ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా గ్రంథాలయంలో జిల్లా స్థాయిలో ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, పుస్తకపఠనం, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలకు ముందగా ప్రారంభ సమావేశంలో సభాధ్యక్షులుగా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ వ్యవహరించగా ముఖ్య అతిథులుగా జిల్లా టిఎస్ఎస్‌పిసిఎల్ సూపరిండెంట్ శ్రీనాథ్ పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆదునికి దేవాలయాలు అని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌పిసిఎల్ డిఈ మల్లికార్జున్, పురపాలక సంఘ కమీషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, గ్రంథాలయ కార్యదర్శి



ఎం.సుదీర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు టి.మదుసూదన్‌రెడ్డి వందన సమర్పనం చేయగా సిహెచ్ రుకోదర్, టి.యాదగిరి స్వామి, కావ్య, శ్రీను, అంజనేయులు, శ్రీనివాస్, యశీల్, కాచరాజు జయప్రకాష్‌రావు, మాటూరి బాలేశ్వర్, అక్కెనపల్లి నర్సింహరావు, అబ్దుల్ గని, గీతా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

గుండాల, నవంబర్ 18 ప్రభాతవార్త :

గ్రామీణ నిరుపేద ప్రజలకు కళ్యాణలక్ష్మి పథకం గొప్ప వరం లాంటిదని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. గురువారం ఆమె మండలంలోని అనంతారం, ఎల్మజాల, కొమ్మాయిపల్లి, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి, సుద్దాల, గుండాల గ్రామాల్లో కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజానికాన్ని అక్కున చేర్చుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు చిందం వరలక్ష్మి, బండారి సంద్యారాణి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, సంగి బాలకృష్ణ, మలిపెద్ది మాదవి, కుంచాల సుశీల, జోగు శ్రీశైలం, సంగి అలివేలు వెంకటాద్రి, మాజి ఎంపిపి సంగి వేణుగోపాలు, మాజి జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, నాయకులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, తాండ్ర పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మోత్కూర్, నవంబర్ 18 ప్రభాతవార్త :

ఎంపి దర్మపురి అరవింద్ ఇంటిపై దాడిని నిరసిస్తూ మున్సిపల్ బిజెపి శాఖ ఆద్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కెసిఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. అనంతరం తెలంగాణ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాజకియాల్లో దాడులకు పూనుకోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహరెడ్డి, పోచం సోమయ్య, పట్టణ బిజెపి అధ్యక్షులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, టంగుటూరి వెంకన్న, ముత్తినేని తిరుమలేశ్, చొల్లేటి నరేష్, బిరుదు శ్రీను, చక్క మోహన్‌రెడ్డి, కొప్పుల మదు, చింత రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు ప్రారంభం

మోత్కూర్, నవంబర్ 18 ప్రభాతవార్త :



మోత్కూర్ మున్సిపాలిటి పరిధి లోని కొండాపురం గ్రామంలో 9వ వార్డులో సిసి రోడ్డు పనులను రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దబ్బెటి రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి జంగ శ్రీను, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, టిఆర్ఎస్ కొండాపురం అధ్యక్షులు కల్వల రాము, బాలగాని శ్రీను, మన్నె సత్యనారాయణ, మన్నె నర్సింహ, మన్నె దశరథ, నీల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై ధర్మపురి అనుచిత వ్యాఖ్యల పట్ల ఖండన

భువనగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అద్యక్షురాలు కల్వకుంట్ల కవితపై ఎంపి ధర్మపురి అరవింద్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దిష్టిబొమ్మకు చెప్పులతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు చందుపట్ల సుజీత్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచును ఒక మహిళా అని చూడకుండా దూశించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు తంగళ్లపల్లి శ్రీకాంత్, జిల్లా నాయకులు తుంగతుర్తి సంతోష్, నరేష్ ఆకుల, శ్రీకాంత్, సునీల్, జలీల్, వెంకట్, గుండెబోయిన సురేష్, చౌదరి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో లబ్దిదారులకు సరుకుల పంపిణి

భువనగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త :



స్థానిక హన్మన్‌వాడ 1,2,3 జగ్గయ్య నగర్, సంజీవనగర్, సంతోష్ నగర్, శృతినగర్, అంగన్వాడి కేంద్రాల్లో లబ్దిదారులు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొనగా సరుకుల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల పెరుగుదల, పోషన స్థాయి గురించి బరువు తక్కువగా ఉన్న పిల్లలకు, తల్లులకు ప్రత్యేకమైన సూచనలు, సలహాలు ఇస్తూ వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిడబ్ల్యూఓ కృష్ణవేణి, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్‌వైజర్ బి.బాగ్యమ్మ, ఎస్.మంజూల, అంగన్‌వాడి టీచర్లు ఆర్.దనలక్ష్మి, పి.పద్మ, ఆర్.కళ్యాణి, వై.అలివేలు మంగ, సిహెచ్ పద్మమ్మ, ఎం.స్వప్న, జి.చంద్రకళ, ఆశలు ఎన్.బాలు, జమున, ఆయమ్మలు సత్యమ్మ, మహబూబ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆద్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

భువనగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ అద్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు ఆద్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తాలో నిజామాబాద్ ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాల దాడిని కండిస్తూ కెసిఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్‌గుప్త మాట్లాగుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజా ప్రతినిధి ఇంటిపై ఇలా గూండాగిరి చేయడం మంచిపద్దతి కాదని అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరవింద్‌పై వాడిన బాష తీవ్ర అభ్యంతరకరమని టిఆర్ఎస్ చేతిలో పోలీసులు కీలుబొమ్మలుగా మారారని వారి వైఫల్యంపైనే ఈ దాడులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రత్నపురం బల్‌రాం, పచ్చెద్దుల బల్‌రాం, పట్నం కపిల్, డిఎల్ఎన్ గౌడ్, ఎర్రవెల్లి రాజు, రాళ్లబండి కృష్ణాచారి, ఆకుతోట రామకృష్ణ, కొల్లోజు సతీష్, నెమిలి నందు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఖచ్చితమైన మద్దతు ధరను పొందడానికి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం అన్నారు. శుక్రవారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎడిఎ వాసుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని పండించిన రైతులు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లయితే వెంటనే నగదును పొందడమే కాక దళారుల చేతిలో మోసపోయే అవకాశం ఉండదనా న్నరు. గ్రామంలో నష్టాల దిశగా పయనించిన తమ సహకార సంఘాన్ని పాలకవర్గం రైతుల సహకారంతో అభివృద్ధి దిశగా పయనింపజేస్తున్నామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు గిడ్డంగుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ సొసైటీలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎడిఎ వాసు రైతులు అడిగిన పలు అంశాలపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని, ఏఈవో మహేష్, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, బాలెబోయిన రాజు, ఉన్నం హనుమంతరావు, అన్నాబత్తుల సుధాకర్, వెంకటాచారి, పలువురు రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

*శాలిగౌరారం, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అందుకే వివిధ పార్టీల నుండి గులాబి పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలంచ గ్రామానికి చెందిన 35 మంది కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి జగదీష్‌రెడ్డి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు, ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎనిమిదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తూ దేశ ప్రజల దృష్టిని తన వైపు తిప్పుకున్నారని పేర్కొన్నారు. గడప గడపకు టిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్విని, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, ఉప్పలంచ సర్పంచ్ బండారు మల్లయ్య, నాగమ్మ, సరిత, మల్లయ్య, సత్తయ్య, నరేష్, సత్యనారాయణ, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్, అంటు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*నల్లగొండ టౌన్, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

ప్రజలకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలని డిఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు తెలిపారు. శుక్రవారం టిఎన్‌జీవోస్ కార్యాలయంలో ఆశా వర్కర్లకు సమగ్ర వైద్య ఆరోగ్య సేవల గురించి నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో వృద్ధాప్యంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలను చైతన్యపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిహెచ్‌సి సెంటర్‌లలో, అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గీతావాణి, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డిపివో ఉమ, డిపిహెచ్‌ఎన్‌వో శాంతికుమారి, సీనియర్ అసిస్టెంట్ సుధీర్‌రెడ్డి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, నవంబర్ 18 (ప్రభాతవార్త)*



నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ మండలంలోని ఇమంగళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా మంగళపల్లి ప్రభుత్వ పాఠశాల బృందం ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. తదుపరి అందరితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీల్లో తెలంగాణ పది జిల్లాల నుంచి (ఉమ్మడి జిల్లాలోని) క్రీడాకారులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాజ్యోతిని వెలిగించినారు. నల్గొండ వర్సెస్ రంగారెడ్డి జట్ల మధ్య క్రీడలు పోటీలు ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ



మొదటిసారిగా మన నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మంగళపల్లి గ్రామంలో క్రీడా పోటీలను నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. ఇవాళ రాష్ట్ర స్థాయి 51వ సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఆటల పోటీలు ఇక్కడ మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ సిఎం కేసీఆర్‌గారి నాయకత్వంలో క్రీడలకు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం నిర్మిస్తున్న ఘనత టిఆర్ఎస్‌కే దక్కిందన్నారు. ఆటలు,ఆటల పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని, ఈ మూడు రోజులు జరిగే పోటీల్లో గెలుపొందిన జట్లు జాతీయస్థాయి పోటీలకు పంపిస్తారని ప్రతి ఒక్కరూ కొంత సమయం ఆటల కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి, వారి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, ప్రగడపు నవీన్‌రావు పాల్గొన్నారు.

## పనుల గుర్తింపున త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపిడిఓ

*కట్టంగూర్, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

పనులు గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేసి త్వరిత గతిన పూర్తిచేయాలని ఎంపిడిఓ పోరెండ్ల సునీత పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని పరడ,నారగూడెం,నల్లకుంటబోళ్ల, ఈదులూరు, మునుకుంట్ల, కలిమెర తదితర గ్రామాల్లో నర్సరీ పనులను పరిశీలించి నాణ్యమైన ఎర్రమట్టి, తగినంత ఎరువులు కలిపి జల్లెడ పట్టిన,మిశ్రమంతో కూడిన సన్నటి మట్టిని, బ్యాగులలో నింపాలని సూచించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్, పనిదినాల కల్పనలో భాగంగా అన్ని గ్రామాలలో గత ఆర్థిక సంవత్సరంలో కంటే ఈ రాబోయే ఆర్థిక సంవత్సరానికి కూలీలకుఎక్కు పనిదినాలు కల్పించడంలో మండలం అగ్రభాగాన ఉండేవిధంగా ఉపాధిహామీ సిబ్బంది చూడాలని ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్,ఎఫ్ఎలు, పంచాయతీ కార్యదర్శులు బెడ్స్ పొందుబాటు చేసేటప్పుడు అలైన్‌మెంట్ సరిగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు లింగమ్మ, అయితగోని నారాయణ, ఎపిఓ కడియం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు కల్పన, యామిని, పాండయ్య, ఎఫ్ఎలు యల్లయ్య, పుష్పలత, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలు సరికాదు

*నడిగూడెం, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎంపి అరవింద్ అసత్య ఆరోపణలు చేయడ ం సరైంది కాదని జడ్పీటిసి బాణాల కవిత నాగరాజు అన్నారు. స్థానికంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్ని అమ్మి కార్పోరేటర్లకు తాకట్టుపెడుతున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. బిజెపి ఎంపి అరవి ంద్ తెలంగాణ ఆడపడుచు కల్వకుంట్ల కవితను అవమానపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అభివృద్ధి చెందడం బిజెపికి ఇష్టం లేదన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో 2022-23 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు కోరే అభ్యాసకులు ఈ నెల 21 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్ ఎం. శోభన్‌బాబు తెలిపారు. అపరాధ రుసుముతో ఈ నెల 21 లోపు చెల్లించాలన్నారు. పాఠశాలకు సర్టిఫికెట్‌లను తీసుకువచ్చి దరఖాస్తు చేసుకోవచ్చనా న్నరు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## నివాళులర్పించిన ఫాస్టర్లు

*నడిగూడెం, నవంబర్ 18 (ప్రభాతవార్త)*



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన నియోజకవర్గ ఫాస్టర్స్ అధ్యక్షుడు రెవ. అబ్రహం మాతృమూర్తి సీతారావమ్మ మృతి చెందడంతో ఫాస్టర్లు శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సూర్యాపేట జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ పలువురు ఫాస్టర్లు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు డేవిడ్‌రాజు, జాకబ్‌రాజు, సుందర్‌రావు, ఏసురత్నం, కిషోర్, బాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*మునగాల, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తల్లిని కోల్పోయిన పిల్లలకు స్వంత ఖర్చులతో చదువు చెప్పిస్తానని తన్నీరు ప్రమీల భర్త ఉపేందర్‌కు హామీ ఇచ్చారు. అదే విధంగా నారగాని కోటయ్య, చింతకాయల ప్రమీల, గండు జ్యోతి, సుశీల, ఉదయ్ లోకేష్ కుటుంబాలను ఆమె పరామర్శించారు. మృతి చెందిన కుటుంబాలను, గాయపడిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపిటిసిలు ఉప్పుల రజిత, కాసర్ల కల్పన, కొక్కిరేణి ఎంపిటిసి జానకిరెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, సామేలు, జిల్లా వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేటు లేని వాహనాలు నడిపితే కేసులు

*నడిగూడెం, నవంబర్ 18 (ప్రభాతవార్త)*

వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేటు ఉండాలని లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఎం. ఏడుకొండలు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. మితిమీరిన వేగం పనికి రాదని, వాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలు, ట్రాక్టర్లలో లోడు స్వీకర్లను పెట్టవద్దన్నారు.

## గ్రామీణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

*డిండి, నవంబర్ 18 ప్రభాతవార్త*

పత్తి ఉత్పత్తిలో భాగస్వామ్యమయ్యే గ్రామీణ కార్మికులకు, చిన్న,సన్న కారు రైతులకు సామాజిక భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం డిండి మండలం రహమంతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐయల్‌ఓ,ఎఐటియూసిల ఆధ్వర్యంలో జరిగిన పత్తి కార్మికుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాన వాణిజ్య పంటగా పత్తిఉత్పత్తి ఉందన్నారు. ప్రపంచ పత్తి ఉత్పత్తిలో భారతదేశంలో 25 శాతం ఉత్పత్తి అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రత్తి ఉత్పత్తిలో దాదాపు 6 కోట్ల మంది రైతులు 10 కోట్ల మంది గ్రామీణ కార్మికులు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రత్తి పంట ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఉత్పత్తిలో భాగస్వామ్యమైన సన్న మధ్య రైతులకు, వ్యవసాయ కూలీలకు సామాజిక భద్రత, కార్మిక చట్టాలు అమలు కోసం



ఐఎల్‌ఓ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్) కృషి చేస్తుందన్నారు. కార్మిక హక్కుల ప్రయోజనాల కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందన్నారు. అసంగటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని కోరారు. గ్రామీణ కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఐటియూసి నియోజకవర్గ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచి తూము వెంకట్‌రెడ్డి,జన్‌సహాస్ సంస్థ రాష్ట్ర నాయకులు, డి.రాకేష్, ప్రకాశ్,రవి,విజయ్, సందీప్,గ్రామ కోఆర్డినేటర్ శ్రీనివాస్, హనుమంత్,రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యలో చక్కగా రాణించాలి

*కొండమల్లేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త*

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చెకుముక్కి సైన్స్ టాలెంట్ పరీక్షను ప్రారంభించి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, వారి కలలను సాకారం చేయడంతో పాటు మంచి భవిష్యత్తును నిర్మియకోవాలన్నారు. చదువులకు పేదరికం అడ్డుకాకూడదని చదవే పేదరికాన్ని రూపుమావుతుందన్నారు. ఈకార్యక్రమంలో నల్లా నర్సింహ,సముద్రాల



శ్రీనయ్య, ఈశమ్మ, జనార్ధన్‌రెడ్డి, అశోక్‌కుమార్, దేవకుమార్, చంద్రయ్య, కొద్ర లోక్యానాయక్, నీరజా, జగదీష్, సైదానాయక్, అక్కిరెడ్డి, నర్సింహ్మారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరికలు

*చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త*

చింతపల్లి మండల పరిదిలోని తీదేడు గ్రామానికి చెందిన తిరుమలి పాపయ్య కాంగ్రెస్ పార్టీ పిఏసిఎస్ డైరెక్టర్‌గా గెలిచి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టే అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో తిరుమలి పాపయ్య కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మరికొంత మంది తిరుమలి పాపయ్య ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడే టిఆర్ఎస్ పార్టీలో చేరిన తిరుమలి పాపయ్యను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడంతోపాటు కార్యకర్తలకు అండగా ఉంటూ సేవలందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గంలో 1 లక్ష 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు అండగా టిఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. పల్లెలను అభివృద్ధి పరచడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తునారన్నారు.



అదేవిధంగా రైతుబీమా, రైతు బంధు కార్యక్రమాలతో రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం చేయూతనందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గ్రామ పంచాయితీలు ఏరాపటు చేసిన ఘనత ముఖ్యమ ంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ముఖ్యమ ంత్రి కెసిఆర్ చేపట్టే అభివృద్ధిపథకాలు ఇతర రా ష్ట్రాల ముఖ్యమం త్రులు సంతోషం వ్యక్తం చేస్తునా న్నరన్నారు. అదేవిధంగా నిరుపేదలకు ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్, ఆర్థిక భరోసా, కళా ్యణలక్ష్మి, షాదీముబారక్ తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేయూతనందిస్తున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతను కలిగి ఉండి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగసా ్వములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశుసంక్షేశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ఉల్పాల శేఖర్‌రెడి ్డ, గ్రామశాఖ అధ్యక్షుడు సొనగంటి గోవర్ధనాచారి, కాయితి బత్తిరెడ్డి, శివర్ల శ్రీను తదితరులున్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*పెద్దవూర, నవంబర్ 18 ప్రభాతవార్త:*



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దవూర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పోతునూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంను పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత ్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనేదే సిఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పబ్బు గిరి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, రైతు కోఆర్డినేటర్ బోయ నరేందర్‌రెడ్డి, సంఘం సిబ్బంది, హమాలీ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు

*నాగార్జునసాగర్, నవంబర్ 18 ప్రభాతవార్త:*



పైలాన్‌కాలనీలోని మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్ సుభాని దర్గా నిర్వాహకులు భాషా మాట్లాడుతూ ధ్యామ్ నిర్మాణ సమయంలో ఈ మహబూబ్ సుభాని దర్గాను ఏర్పాటు చేయడం జరిగిందని ఆనాటి నుండి ఈ దర్గా వద్ద ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. శుక్రవారం సాయంకాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్ధనకు నిర్వహించామని తెలిపారు. శనివారం మధ్యాహ్నం దర్గా వద్ద అన్నదాన కార ్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో హాజరై మైబుక్ సుభాని అశీస్సులు పొందాలని కోరారు. రఫీ యూసఫ్, ఆనంద్, పాల్ లడ్డు

## ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

*డిండి, నవంబర్ 18 ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న ప్రజాపంపిణీ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి డిండి పోలీసులు అందించిన వివరాల ప్రకారం డిండి పోలీసులు పెట్రోలింగ్ వాహనంలో సింగరాజుపల్లి నుంచి యర్రగుంటపల్లి వరకు పెట్రోలింగ్ చేయుచుండగా తెల్లవారుజామున బొలేరో వాహనంలో దేవరకొండ నుంచి కల్వకుర్తికి తరలిస్తుండగా పోలీసులకు అనుమానం వచ్చి వాహనాన్ని తనిఖీ చేపట్టారు. అందులో ప్రజాపంపిణీకి చెందిన 30క్వింటాళ్ల బియ్యం ఉన్నాయి. దీంతో పోలీసులు ఆ వాహనాన్ని, డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్‌సిబ్బంది కె.రవీందర్‌రెడ్డి, ఎన్.కాశయ్య ఉన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని స్వామివారికి నిత్య కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెనూ ్నరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములపై గ్రామ సభలు

*మఠంపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త*

పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల వివరాలను సేకరించిన రెవిన్యూ అధికారులు వాటిపై అభ ్యంతరాలు తెలియజేయాలని మండలవా ్యప్తంగా గ్రామసభలు నిర్వహిస్తునా ్నరు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఎంపిపి ముడావత్ పార్వతి, ఎంపిడివో జానకిరాములు అధ్యక్షతన గుర్రంబోడు, కృష్ణతండా, మట్టపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల వివరాలను గ్రామసభలో తెలియజేశారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభల అనంతరం రెవిన్యూ అధికారులు పోడు భూములు సాగు చేసుకుంటున ్న రైతుల వివరాల పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో సర్ప ంచ్‌లు రామారావు, పార్వతి రామారావు, ఎంపివో ఆంజనేయులు, కార్యదర్శులు చంద్రశేఖర్, యాకూబ్‌బాబా, జ్యోతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు మెరుగైన బోధన నైపుణ్యాలను ఉపయోగించాలి



*పెద్దవూర, నవంబర్ 18 ప్రభాతవార్త:*

ప్రతి ఉపాధ్యాయుడు మెరుగైన బోధన నైపుణ్యాలను ఉపయోగించాలని మండల నోడల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఫండమెంటల్ లెరి ్నంగ్ అండ్ న్యూమరసీ అనే అంశంపై చర్చించడం జరిగింది. టిఎంల్‌ను ఏలా ఉపయోగించాలో ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశంలో పలు పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయగూడెంలో పోలీసుబాస్‌లు ....!!

**-ఏదైనా సమస్య వస్తే అడవితల్లే శరణ్యం**

**-గొత్తికోయ గిరిజన పిల్లలను చూస్తే ముచ్చటేస్తుంది**

**-వాగుల నీళ్ళు దాహం తీర్చుకోవడమే**

**-విజ్ఞానం లేని వాళ్లకు ఎన్నో ఇబ్బందులు**

**-కష్టాలు తప్ప సుఖ జీవనం తెల్వదు**

**-ములుగు ఓఎస్డీ గౌస్‌ఆలం, ఏఎస్పీ కేకన్**

*తాడ్వాయి, ప్రభాతవార్త ::*

ఏజెన్సీ ప్రాంతమైన మలుగు జిల్లాలోని తాడ్వాయి మండల సమీప అడవులను పోలీసు బాసులు సందర్శించడం సంచలనమైంది. దట్టమైన అడవుల్లో జీవిస్తున్న గొత్తికోయగూడెంను జిల్లా పోలీసు బాస్‌లు ఓఎస్‌డీ గౌస్‌ఆలం, ఏఎస్పీ సుధీర్‌కేకన్ సందర్శించారు. పలు సమస్యలను గొత్తికోయలు పోలీసు బాసుల ఎదుట ఏగరుపెట్టారు. దట్టమైన అడవుల్లో నివసిస్తున్న గొత్తికోయగిరిజనులు ఎన్నో ఇబ్బందులను పడుతున్నారని తెలిపారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం, దట్టమైన అడవులు గత మొండ్వాల తోగును సందర్శించడం ఇదే మొదటిసారిగా ఉంది. వాళ్ళజీవన విధానాలు అన్ని అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్ ఆదేశాల మేరకు గొత్తికోయగూడెంను సందర్శించామని తెలిపారు.

**-సంఘవిద్రోహులకు సహకరించవద్దు**

సంఘవిద్రోహ శక్తులకు సహకరించవద్దని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందని అన్నారు. ఇలాంటప్పుడు ఇంకా సమస్యలు ఎక్కడ ఉన్నాయని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులు మీ గూడెం సందర్శిస్తారని తెలిపారు. ఏమైనా ఉంటే చెప్పాలని సూచించారు. అంతేకాని మావోయిస్టులకు సహకరించవద్దని అన్నారు. వివిధ సమాజంలో ప్రజలతో కలిసి జీవించినట్లు అయితే అన్ని సమస్యలు తెలుస్తాయని అన్నారు. త్రాగునీరు సౌకర్యం ఉంది. మీ పిల్లలకు విద్యాభోధన, మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని అన్నారు. కూలీ పనులు కూడా లభిస్తున్నాయని మావోయిస్టులకు మీ గూడెంలకు రానివ్వద్దని అన్నారు. వారు అబివృద్ధి నిరోధకులు అని, అభివృద్ధికి అడ్డుపడుతున్నారని తెలిపారు. అడవుల్లో ఉండి వారు సాధించేది ఏమీ లేదని అన్నారు.

**-సమాజంలో కలిసి బతకండి**

గొత్తికోయగిరిజనులు తోడివారితో సమాజంలో కలిసి బ్రతకాలని ములుగు ఏఎస్పీ కేకన్ అన్నారు. మీకు ఏ సమస్య లేకుండా అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఛత్తీస్‌ఘడ్ నుండి వచ్చినప్పుడు మీరు ఎలా ఉండెనో .. ఇప్పుడు మీ పిల్లలు ఏ విధంగా ఉన్నారో తెలుస్తుందని కదా అని అన్నారు. మీలో మార్పు వస్తే బాగుంటుందని అన్నారు. అనంతరం గొత్తికోయలకు వివిధ రకాల వస్తువులను సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్, సిఆర్‌పీఎఫ్ ఎస్సై కానిస్టేబుల్‌లు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ దృష్టికి కామారం పోడు సమస్య

**-గిరిజనులు నష్టపోతుండే ..**

**-సాగుచేస్తున్నప్పటికి ఫలితం లేకుండా పోయింది**

**-దీర్ఘకాలంగా పోడుభూములకు పట్టాలు రాలేదు**

**-కామారం సర్పంచ్ రేగా కళ్యాణి వినతి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తాడ్వాయి మండలంలోని కామారం గ్రామంలో నెలకొన్న పోడు భూముల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. సర్పంచ్ రేగా కళ్యాణి మాట్లాతూ .. కామారం గిరిజనులు చాలా కాలంగా పోడు భూములను సాగు చేస్తున్నప్పటికి కష్టమే తప్ప ఫలితం మొదడం లేదని అన్నారు. గిరిజనులకు పోడు భూమి హక్కుపత్రాల కోసం అధికారులతో సర్వే చేస్తున్నారని అదేవిధంగా కామారం గిరిజనులు కూడా లెక్కలోకి తీసుకుని 15 సంవత్సరాలుగా వారు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు ఫారెస్టు అధికారులు, రెవెన్యూ అధికారులు భూములను కొలతలు కొలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాడ్వాయి తహసిల్దార్ ములకనూరు శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా ఉన్న పోడుభూములకు పట్టాలు వచ్చే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించాలని కోరారు. లేకపోతే కామారం గిరిజనులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు.



## ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ దాడిని ఖండించి బిజెపి క్రిష్ణవేణి

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై తెరాస గుండాల దాడిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్ తీవ్రంగా ఖండించారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎంపీ అరవింద్ ఇంట్లో లేని సమయంలో ఎమ్మెల్సీ కవిత గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఆమె అన్నారు. రాజకీయ నిరుద్యోగి అయిన కల్వకుంట్ల కవిత ఎంఎల్‌సిగా ఎన్నికయి ఇప్పుడు లిక్కర్ స్కాంలో తనని ఎక్కడ అరెస్టు చేస్తారోనని చిల్లర రాజకీయాలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు కొత్త సురేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయికంటి పరమేశ్వర్, బిజెపి నాయకులు బాణాల రాజ్ కుమార్, ప్రవీణ్, నాగ సాయి, కట్ట సాయి తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ పునరుద్ధరణ అభినందనీయం

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

*వెంకటాపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన యువకులంతా కలిసి గ్రామీణ గ్రంథాలయాన్ని పునరుద్ధరించడం అభినందనీయమని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. గ్రంథాలయాన్ని స్థానిక సర్పంచ్ గట్టు కుమారస్వామితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతపడిన గ్రంథాలయానికి పూర్వవైభవం తీసుకువచ్చేలా యువకులంతా కలిసి పనిచేయడం గొప్ప విషయమన్నారు. గ్రంథాలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట గ్రామీణ గ్రంథాలయం అధ్యక్షులు బీరెల్లి మనోజ్, బిజెపి నాయకులు గంగుల రాజ్ కుమార్, సాంబయ్య, తక్కళ్లపల్లి సుమన్ రావు, తంగళ్లపల్లి శ్రీధర్, కిరణ్, కర్ణాకర్, వీరెందర్, మహేష్, గ్రంథాలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## బాలల హక్కులు కాపాడటం మన బాధ్యత

**ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్**

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*



బాలల హక్కులు కాపాడే బాధ్యత మనందరి బాధ్యతని ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ అన్నారు. ములుగు మండలంలోని జంగాలపల్లి హైస్కూల్‌లో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రధానకూడలి వద్ద విద్యార్థులు వర్తులాకారంగా నిలబడి బాలల హక్కులు, బాలకార్మిక వ్యవస్థ నిరూ మ్రలన, బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేదింపుల నివారణకు ఫోక్సో చట్టం మొదలైన అంశాల గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, బేటి బచావో బేటి పడావో అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ ఆవుట్‌రిచ్ వర్కర్ స్వర్ణలత, రాంబాబు, సర్పంచ్ మసరగాని అనితరాణి, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలి

**వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*

ఈ నెల 25 నుండి ములుగు జిల్లా లో వైఎస్ఆర్‌టిపి అధినేత షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి



అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అన్న తిరుపతి, ఒద్దుల లక్ష్మీ, దుగ్యాల ప్రవీణ్, ఎండీ. ఖాదర్, మెట్టు సురేష్, బల్ల ప్రతాప్, బాడిశ సువాస్, బాగే నరసింహులు, నాగేశ్వర్ రావు, చేను నరేష్, బాలకృష్ణ, పూనం సాయి తేజ, ఆకాశ్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తస్లీమా

**ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రానికి చెందిన నాయకపోడు కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన చిర్ర ఎల్లక్క అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతురాలి కుటంబానికి సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందించి తన ఔదార్యం చాటుకున్నారు.

# వాసవి మాత నవరాత్రోత్సవాలు ప్రారంభం

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు18 ప్రభాతవార్త :**



ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి పీఠం ప్రతిష్ట, నవరాత్రి మహోత్స వాలు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని జయగార్డెన్‌లో శుక్రవారం నుంచి ప్రారం భమైనట్లు నిర్వాహకులు జిల్లా రాములు, యాద శ్రీనివాస్, గోలి ప్రశాంత్, కూరెళ్లి సౌభాగ్యం తెలిపారు. ఈ నవరాత్రి ఉత్స వాలు ఈనెల 18నుంచి 26వరకు కొనసాగుతాయని, ప్రతీరోజు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వాసవిమాతకు పూజ కార్యక్రమాలు ఉంటాయని అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని, సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు పూజా కార్య క్రమాలు అనంతరం అల్పాహారం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటలకు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ నుంచి శివునిపల్లి వరకు వాసవిమాత విగ్రహంతో శోభ యాత్ర ఉంటుందన్నారు. కావున ఈ ఉత్స వాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వాసవిమాత కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామివారి 22వ ఆరాధన ఉత్సవం

**బచ్చన్నపేట, నవంబరు18 ప్రభాతవార్త :**

అనేకజీర్ణ దేవాలయాలను ఉద్ధరించి నడయాడిన దైవంగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామివారి 22వ ఆరాధన ఉత్స వం బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దులగుట్టపైగల సదానంద దత్తాత్రేయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలియచేశారు. పూర్వ మెదక్ జిల్లాతోపాటు వరంగల్ జిల్లాలోని అనేక ప్రాంతాలలోని అనేక దేవాలయాలలో ధూపదీప నైవేద్యాలు నిర్విఘ్నంగా జరగడానికి కారణ





భూతులైన స్వామివారి అనుగ్రహంతో దత్తాత్రేయ మందిరం నిర్మింప బడిందని, ప్రతీ సంవత్స రం కార్తీక బహుల ఏకాదశి నాడు స్వామివారి ఆరాధన ఉత్స వం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా స్వామివారి మూలవిరాట్టుకు పూర్ణాభిషేకం, ఆరాధన, అన్నదానాది కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

**రఘునాథపల్లి, నవంబరు18 ప్రభాతవార్త :**

మండలంలోని వెల్దిగ్రామానికి చెందిన రాసమల్ల నర్సి ంగరావు(48) హైదరాబాద్‌లో పెయింటింగ్‌గా రోజువారి కూలీగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తుండేవాడని, గత వారం రోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్ర భవనకార్మికుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రసమల్ల కొమురయ్యతోపాటు గ్రామ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. మృతుడికి భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. కార్యక్రమంలో నీలం భాస్కర్, సింగపురం రవి, కార్మికులు, మరికొకల రాజు, కొయ్యడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ ఇంటిపై దాడికి నిరసనగా తెరాస పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

**జనగామ టౌన్, నవంబరు18 ప్రభాతవార్త :**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ బీజేపీ జనగామ పట్టణ శాఖ పట్టణ అధ్యక్షుడు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌పార్టీ దిష్టిబొమ్మను శుక్రవారం జనగామ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఆర్ఎస్‌పార్టీ పూర్తి అభద్రతా భావంతో ఉందని, బీజేపీ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక అసహనంతో ప్రవర్తిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కవితను తాను జైలుకు వెళ్లడం ఖాయమని భావించి చిల్లర చేష్టలు చేస్తూ ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి సానుభూతి పొందాలని చూస్తున్నా రన్నారు. ఇలాంటి దాడులకు ప్రతిదాడులు ఉంటాయని, మీ రాజకీయ ప్రయోజనాలకోసం రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్న టీఆర్ఎస్ పార్టీకి త్వరలో ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటరీ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, వెంకట్‌రెడినడ, చంద్రయ్య, పిట్టల సత్యం, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు మహిపాల్, సందీప్, హరీష్, బింగిరమేష్, నిమ్మల మధు, పసుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**– అరవింద్ ఇంటిపై దాడిచేసిన వారిని శిక్షించాలి..:**

**– పాలకుర్తిలో..:**

బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై విచక్షణారహితంగా దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శునరకవారం మండలకే ంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసంద ర్భంగా మహేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తాన ని చెప్పి గుండాయిజాన్ని ప్రోత్స హిస్తున్నారని బీజేపీ నాయకులు, కార్యకం ్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మారం రవికుమార్, నిరంజన్‌రెడినడ, సోమేశ్వర్, మామిండ్ల వెంకన్న, హరికృష్ణ, మహేష్, రానా ప్రతాప్ పాల్గొన్నారు.



# రైతులు దళారులను ఆశ్రయించవద్దు

## -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**రఘునాథపల్లి, నవంబరు18 ప్రభాతవార్త :**

దేశంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యం కొనడం చేతకాదు కానీ వందలకోట్లతో ఎమ్మెల్యేలను అడ్డదారిలో కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని శివాజినగర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో 2022-23సంవత్స రానికి గాను వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజుచేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. వానకాలంలో రైతులు పండించిన వరిధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడలేని విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి అట్టి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులవద్దనుంచి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే సాధారణ రకం రూ.2040, మద్దతు ధరతో అదేవిధంగా ఏగ్రేడ్ రకం రూ.2060ల మద్ధతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరూకూడా మధ్య దళారులకు గాని మిల్లర్లకు గాని బ్లాక్ మార్కెట్ ద్వారా అమ్ముకోవడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని సూచించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్, ఎంపీటీసీ బొల్లంపల్లి సరోజన, సర్పంచ్ శివరాత్రి కొమురయ్య, ముసిపట్ల విజయ్, బిర్రుమధు, మడ్లపల్లి సునిత రాధాకృష్ణ, తిప్పారపు రమ్య బాబురావు, తాటికొండ వెంకటేశ్, జోగు శ్రీకాంత్, కార్యాలయ ఇన్‌చార్జి తాళ్లపల్లి ఎల్లయ్య, హరీష్, సురేష్, రాజు, మేడ స్వామి, గరిగెపర్వతాలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



# దర్ధేపల్లిలో ఉచిత గర్బకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**పాలకుర్తి, నవంబరు18 ప్రభాతవార్త :**

మండలంలోని దర్ధెపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధిసంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్య, జిల్లాపశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వీరమనేని రఘుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రఘుబాబు మాట్లాడుతూ పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం పశువులకు వస్తున్న జబ్బుల గురించి దూడలకు నట్టల నివారణ గురించి కృత్రిమ గర్భధారణ చేపిస్తే మేలు జాతి దూడలు పుట్టుతాయని వివరించారు. పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు ఎదకురాని పశువులకు చూడి పరీక్షలు చేసి 66పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే 42దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి శశాంక్‌రెడినడ, కరుణాకర్‌రెడినడ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వరరావు, విజయ డైరీ సూపర్‌వైజర్ జయసింహా రెడ్డి, గోపాలమిత్రులు సిహెచ్.సమ్మయ్య, సమ్మయ్య, బి.మధు, ఎ.వెంకటయ్య, మండల పశుమిత్రలు, పాడిరైతులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం గల్లకురుమల ఆగ్రహానికి గురికాక తప్పదు

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు18 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని పశువుల ఆస్పత్రి ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం మండల అధ్యక్షులు మేకల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో మాంసం ఉత్పత్తిలో చాలా వెనుకబడి పోయామన, మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల నుంచి అనేకమైన గొర్రెలు, మేకలు దిగుమతి అవుతున్నాయని అక్కడి రాష్ట్రంలోని గొర్రెలకాపరుల ఆర్థికంగా మన డబ్బులతో వారు అభివృద్ధి చెందుతున్నారని గతంలో సీఎం కేసీఆర్‌అన్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ మునుగోడు ఎన్నికల ముందు గొల్లకురుమలకు నగదు బదిలీచేస్తానని వారి బ్యాంక్ అకౌంట్‌లో నగదువేసి డబ్బులు తీసుకోకుండా గొర్రెలకాపరుల బ్యాంక్ ఖాతాలను లాక్‌చేశారని ఆరోపించారు. స్థానిక పశువైద్యశాల కూలిపోయే దశకు చేరుకుందని, అక్కడే కొత్త ఆస్పత్రి నిర్మాణం చేయాలని జీవో 559,1016లనుపూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రమాదవశాత్తు గొర్రెలకాపరి మృతిచెందితే 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. నగదు బదిలీ ఇవ్వకుంటే రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మ్యాదరబోయిన కరుణాకర్, మాజీ సైనికులు చింత కిష్టఫర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి తోటరమేష్, ఉల్లి రంజిత్, గుంటిరాజయ్య, పొన్న మల్లయ్య, పొన్నయాకన్న, చెట్కూరి బొందయ్య, చిలువేరు రవి, పులిగిల్ల రాజయ్య, ఎడమ అశోక్, గుంటిరాజు, పొన్నరాజు, మీస శేఖర్ పాల్గొన్నారు.



# గరీబీ హఠావో నినాదంతో దేశ ప్రజలను ఉత్తేజపరిచిన ఇందిరా గాంధీ

## 1966లో మొదటిసారిగా ప్రధానిగా భాధ్యతల స్వీకరణ 1971లో భారతరత్న పురస్కారం

## నేడు జాతీయ సమైక్యతా దినోత్సవం

*నడిగూడెం, నవంబర్ 18 ప్రభాతవార్త*

పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవ ంతంగా అమలు చేశారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరీబీ హఠావో నినాదంతో ప్రచారం చేశారు. 43 రోజులు దేశమంతా పర్యటించి ఎన్నో సభలు నిర్వహించి ప్రజలను కలుసుకున్నారు. ప్రజలకు ధైర్యం చెప్పి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచవర్ష ప్రణాళికలను సమర్ధవంతంగా అమలు చేయించారు. 20 సూత్రాల పథకం ద్వారా పేదరికాన్ని నిర్మూలించేందుకు ఎంతగానో కృషి చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని క్రమక్రమంగా మెరుగుపరిచేందుకు 20 సూత్రాల పథకం, పంచవర్ష ప్రణాళికలు ఎంతగానో దోహదపడ్డాయి. భారతదేశంలో అత్యుత్తమ వ్యక్తిగా గుర్తింపు పొందారు. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన భూమిక పోషించారు. బ్యాంకులను జాతీయాకరణ చేశారు. గరీబీ హఠావో నినాదంతో దేశ ప్రజలను ఉత్తేజపరిచారు. అలీనోద్యమానికి కొత్త రూపును తీసుకువచ్చారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగామితో మొట్టమొదటిసారిగా మాట్లాడారు. దేశ మహిళ మొదటి ప్రధాన మంత్రి ఇందిరా ప్రియదర్శిని గాంధీ. నేడు ఆమె జయంతి సందర్భంగా వార్త ప్రత్యేక కథనం. 1917,



నవంబర్ 19న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్‌లో జన్మించారు. తల్లిదండ్రులకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ. 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు ప్రధాన మంత్రిగా పనిచేశారు. తిరిగి 1980లో నాలుగవసారి ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారు. కేంద్ర విదేశాంగ మంత్రి, ఆర్థిక తదితర మ ంత్రిత్వ శాఖలను నిర్వహించారు. 1959లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. పుణె విశ్వవిద్యాలయంలో మెట్రిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతినికేతన్‌లో చేరింది. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఇందిరా గాంధీ నడుచుకున్నారు. ఇంగ్లండ్ లోని ఆక్స్ ఫర్డ్ విశ ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను పూర్తి చేసింది. 1942లో కి ్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభం కాగానే నెహ్రూ, గాంధీలను అరెస్టు చేశారు. దేశమంతా ఆందోళనలు చేపట్టగా ఇందిరా గాంధీ కూడా ఆందోళనలో పాల్గొని జైలుకు వెళ్లింది. జైలులోనే రాజీవ్‌గాంధీకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ఆమెలో జాతీయ భావాలు పెంపొంది దేశం కోసం పనిచేయాలనే తపన మొదలైంది. 1966, జనవరి 24న మొదటిసారిగా ప్రధాన మంత్రి భాధ్యతలను స్వీకరించి చరిత్రను సృష్టించింది. కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉన్నప్పటికీ చక్కదిద్దింది. మొక్కవోని ధైర్యం, సమయస్ఫూర్తితో ముందుకు సాగుతూ ప్రధానిగా పనిచేసింది. ప్రధానిగా భాధ్యతలు స్వీకరించిన తరుణంలో అధికార యంత్రాంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. నూతన పద్ధతులను ప్రవేశపెట్టింది. సిక్కుల కోరిక మేరకు పంజాబ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. కరువు కాటకాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఆహార ధాన్యాలను దిగమతి చేయించడంతో పాటు పేదరిక నిర్మూలనపై దృష్టిసారించింది. పలు దేశాలు, ప్రపంచ బ్యాంకు సహాయంతో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించింది. బ్యాంకుల జాతీయాకరణతో ప్రజల మన్ననలు పొందింది. జమిందార్ వ్యవస్థ రద్దుకై ప్రయత్నించింది. 1969లో కాంగ్రెస్ పార్టీలో చీలిక వచ్చినప్పటికీ కమ్యూనిస్టు పార్టీల సహకారంతో పరిపాలన కొనసాగించింది. ప్రజల కోసం పోరాడే గొప్ప యోధురాలు. రాజభరణాల రద్దు, రూపాయి మూల్యా నూనీకరణ 1969లో బ్యాంకుల జాతీయాకరణ నిర్ణయాలను తీసుకుంది. దేశంలో పంటల ఉత్పత్తిని పెంచేందుకు హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై గరీబీ హఠావో, 20 సూత్రాల పథకాలతో పాటు మరెన్నో ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసింది. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు ఆమె తీసుకున్న నిర్ణయాత్మక విజయం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. 1983లో అలీనోద్యమ దేశాల సమావేశాన్ని భారతదేశంలో నిర్వహించి దేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా పతాక స్థాయిలో నిలిపారు. 1938లో భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించారు. రాజ్యసభకు ఎంపికై ప్రధానమంత్రిగా భాధ్యతలు చేపట్టిన వ్యక్తులలో ఇందిరా గాంధీ మొదటివారు. 1969లో ఇందిరా కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. ఇందిరా గాంధీ హయాంలోనే రాజస్థాన్‌లోని ఫోఖ్రాన్ వద్ద అణు పరీక్షలు నిర్వహించారు. 1975లో తొలిసారిగా కృత్రిమ ఉపగ్రహమైన ఆర్యభట్టను

# అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలి

## కలెక్టర్, మైనింగ్ అధికారులకు వినతి

*కోదాడ రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో జరుపుతున్న అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని గ్రామానికి చెందిన టిడిపి, కాంగ్రెస్, బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న సహజ వపరులను, సహజ సంపదలను కాపాడుకోవాల్సి న భాద్యత ఆయా గ్రామాలకు సంబంధించి ప్రజలపై ఉంటుందన్నారు. సహజ సంపదలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నిత్యం పరిరక్షిస్తూ గ్రామస్తుల భవిష్యత్ అవసరాలకు నిలబడిపోయే విధంగా రక్షించాలన్నారు. తమ గ్రామంలో ప్రజలను గ్రామాన్ని రక్షించాల్సి న ప్రజాప్రతినిధులే గ్రామానికి చెందిన సహజ వనరులను మాయం చేస్తూ గ్రామ అభివృద్ధిని కుంటుపరుస్తున్నారు. కంచే చేను మేస్తే ఇక కాపాడే వారెవరని వారు ప్రశ్నించారు. గ్రామంలో ఉన్న గుట్టలను ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించి లక్షలాది రూపాయలను అక్రమంగా ఆర్జించడం ఎంత వరకు సమంజసమన్నారు. గత కొన్ని రోజులుగా ఈ అక్రమ తవ్వకాలు నిర్వహిస్తుండగా గ్రామస్తులు పలుమార్లు అడ్డుకున్నప్పటికీ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుందన్నారు. తమ గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని పోలీస్, రెవిన్యూ, మైనింగ్ విభాగాలకు ఫిర్యాధు చేసినా ఒకరిపై ఒకరు తమ భాధ్యత లేదంటూ తప్పించుకుంటున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం - కోదాడ జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం మట్టి అవసరాలకు గాను పవర్ మేక్ సంస్థ గ్రామంలోని 292 సర్వే నెంబర్‌లో మట్టి తవ్వకాలకు మైనింగ్ విభాగం నుండి అనుమతులు పొందింది. ఆ సంస్థ తాను పొందిన అనుమతుల పరిధిని దాటి మట్టిని తరలిస్తుంటే అడ్డుకోవాల్సి న భాధ్యత గ్రామ ప్రజాప్రతినిధులకు లేదా అని వారు ప్రశ్నించారు. ఆ సంస్థ వారే అక్రమంగా తవ్వుతుంటే తాము తవ్వితే తప్పేమిటని ఆయా ప్రజాప్రతినిధులే గ్రామంలోని వేరే ప్రాంతంలోని గుట్టలను అక్రమంగా తవ్వి విక్రయించడం ఎంత వరకు సమంజసమో వారే ఆలోచించుకోవాలన్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్, మైనింగ్‌శాఖ అధికారికి వినతిపత్రాలను సమర్పించినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తమ గ్రామ సమస్యలపై స్పందించి అక్రమ తవ్వకాలను నిలువరింపజేసి తమ గ్రామ సహజ వనరులను కాపాడాలని లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు తొండపు సతీష్, నంబూరు సూర్యం, ఉన్నం హనుమంతరావు, బాలబోయిన రాజు, వెంకటాచారి, దేవరశెట్టి సత్యనారాయణ, వీరబాబు, రామారావు, సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక చింతన దూరం



*మునగాల, నవంబర్ 18 ప్రభాతవార్త*

ఆధ్యాత్మికతతో మానసిక చింతనను దూరం చేసుకోవచ్చని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరంలో వెంకటేశ్వరస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ సీ ్వకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ పండుగలతో పాటు ప్రశాంత వాతావరణం కలగాలంటే దేవాలయాల్లో ఆధ్యాత్మికత కూడా అవసరమేనన్నారు. వెంకటేశ్వరస్వామి కృపకు ప్రతి ఒక్కరు పాత్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఎంపికైన శాఖమూడి కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సుంకరి అజయ్‌కుమార్, తొగరు రమేష్, నల్లపాటి శ్రీనివాసరావు, కొండా సైదయ్య, వెంపటి మధుసూదన్, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి శ్యాంసుందర్‌రెడ్డి, యలకా వెంకటరెడ్డి, సైదా, కవితారెడ్డి, ఎల్‌పి రామయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం

*అనంతగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో గల రామాలయంలో శుక్రవారం అయ్యప్ప దీక్షాదారుల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆలయంలో పలువురు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప దీక్షాదారులు ప్రత్యేక వాహనంలో శబరిమలై బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి సన్మానం

*నల్లగొండ టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త*

జాతీయ గ్రంథాలయ 55వ వారోత్స వాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమణి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు సమాజ హితం కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార ్యదర్శులు పసుపులేటి నాగేశ్వరరావు, వెంకట్, నాయకులు మధుసూదన్‌రావు, టి. వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, కె. శ్రీరాములు, వీరమణి, వెంకటరెడ్డి, కేశవులు, ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను ఏడు గ్రూపులుగా విభజించి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కట్ట నాగయ్య, మంగ్యానాయక్, రాజు, లక్ష్మణ్, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

## భాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే

*మునగాల, నవంబర్ 18 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భాదితులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శుక్రవారం సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో గాయపడిన భాదితులందరికీ ప్రభుత్వపరంగా అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, తొగరు రమేష్, నల్లపాటి శ్రీనివాసరావు, సుంకరి అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, యుగంధర్‌రెడ్డి, కోల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.